
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 13, జూన్ 2023 16 పేజీలు



# యువత సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి**

2లో...




# అవినీతి కంపు

## మరుగుదొడ్ల నిర్మాణంలో..

అందినంత దోచేసిన అధికార యంత్రాంగం
వందశాతం పూర్తయినట్లు రికార్డుల్లో నమోదు
రూ.కోట్లు స్వాహా చేసి లబ్దిదారులకు కుచ్చుటోపి
వెలుగులోకి రాని అవినీతి ఉదంతాలు ఎన్నో..
నిజమైన లబ్దిదారుల ఎదురుచూపులు

2లో..



**చింతపల్లి,ప్రభాతవార్త :** రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా అనేది పాత సామేత,దొరల పాలనలో అధికారులు తలుచుకుంటే అవినీతికి కొదువా అనేది కొత్త నానుడి. మండల అధికారులు తలుచుకుంటే అవినీతికి మరుగుదొడ్ల బిల్లులు ఓ లెక్కా.. పక్కాగా పక్కదారి పట్టించే ఘనులున్న నేటి సమాజంలో స్వచ్ఛ భారత్‌కు నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకర్గ పరిధిలో మచ్చపడిన వైనంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం..

చింతపల్లి మండలంలోని అనేక గ్రామాలలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం మండల అధికారుల అవినీతి,అక్రమాలతో కంపుకొడుతోంది. దీనితో స్వచ్ఛ భారత్ లక్ష్యం నెరవేరాలనే ఆలోచనతో ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలన్న ప్రభుత్వ ఆశయాలకు అవినీతి అధికారులు గండి కొట్టారు. మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబందించి బిల్లులు చెల్లింపులకు జిల్లా కలెక్టర్ కల్పించిన చిన్నపాటి వెసులుబాటుతో కోట్ల రూపాయలు మింగేశారు. సామాజిక తనిఖీల్లో అవినీతి,అక్రమాలు ఒకటొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. మరుగుదొడ్ల నిధులు స్వాహా చేసినట్లు ప్రతి గ్రామంలో సామాజిక తనిఖీలు నిర్వహిస్తే మొత్తం ఎన్నికోట్ల రూపాయలు మింగేశారో





# ఖజానాలో.. కాసులు నిల్

కాసుల చెల్లింపులకు చేతులెత్తిస్తున్న అధికారులు
ఆందోళనకు గురవుతున్న అన్నదాతలు
యాదాద్రి భువనగిరి జిల్లాలో పేరుకుపోయిన రూ.234 కోట్ల బకాయిలు

2లో..

**గుండాల, ప్రభాతవార్త :** ఆరుగాలం చెమటోడ్చి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకున్న రైతులకు చెల్లించాల్సిన కాసులను బడ్జెట్ నిధులు లేక అధికారులు చేతులెత్తేస్తున్నారు. దొరికిన చోటల్లా అప్పుసప్పు చేసి వ్యవసాయం చేసి పండించిన పంటను ఎన్నో వ్యయ ప్రయాసలను ఎదుర్కొని కంటికి రెప్పలా కాపలా ఉండి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకున్న రైతులకు నెల రోజులు గడుస్తున్నా రైతుల ఖాతాల్లో అందుకు సంబంధించిన నిధులు జమకు నోచుకోక పోవడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతునంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 13,147 మంది రైతులకు మరో రూ.236 కోట్ల చెల్లింపులు జరగాల్సి ఉన్నట్లు తెలుస్తుంది.

ఇప్పటి వరకు జిల్లాలో సుమారు 20 వేల మంది రైతులకు ధాన్యం అమ్ముకున్న డబ్లును వారి ఖాతాలో జమ చేసినట్లు సమాచారం. రైతులకు మిల్లుల్లో అడ్డగోలుగా దోపిడికి గురైన అన్నదాతలు అన్నమో రామచంద్రా అని గోడును వెల్లబోసుకుంటున్న నెలలు గడుస్తున్న రైతుల ఖాతాల్లో అమ్ముకున్న డబ్బులు రైతుల ఖాతాలో జమకు నోచుకోవడం లేదు. ప్రధానంగా గుండాల మండలంలోని

# పది సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు

జిల్లాలో ఐదు పరీక్షా కేంద్రాలు
హాజరు కానున్న 1354 మంది విద్యార్థులు



2లో...

ప్రభాతవార్త, సూర్యాపేట

పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తిగావించారు. ఈ నెల 14 నుండి 22 వరకు పరీక్షలు జరగనున్నాయి. 14వ తేదీన తెలుగు పేపర్‌తో పరీక్షలు ప్రారంభమై 20న సాంఘిక శాస్త్రం పేపర్‌తో ముగియనున్నాయి. 21, 22 తేదీలలో వృత్తి విద్యా కోర్సుల పరీక్షలు జరగనున్నాయి.



2లో...

# ఈవిఎం వివిప్యాట్‌ల భద్రతకు చర్యలు : కలెక్టర్

ప్రభాతవార్త, సూర్యాపేట

ఎన్నికల నిర్వహణలో భాగంగా ఉపయోగించే ఈవిఎం వివిప్యాట్‌ల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సోమవారం జిల్లాకు చేరుకున్న 2019 బ్యాలెట్ యూనిట్లు, 1649 కంట్రోల్

# త్రిబుల్ ఆర్ రైతులకు బెయిల్ మంజూరు

భువనగిరి ప్రభాతవార్త:

రాయగిరి త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులపై పెట్టిన కేసులలో భువనగిరి జిల్లా స్పెషల్ కోర్ట్ బెయిల్ మంజూరు చేసింది. గత నెల రాష్ట్ర మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని బయలుదేరుతుండగా భూ నిర్వాసిత రైతులు అడ్డుకొని పర్మిషన్ లేకుండా ధర్నా రాస్తారోకో చేసినందుకు భువనగిరి పట్టణ పోలీసులు ఆరుగురుపై నాన్ బేలబుల్ కేసులు పెట్టి రిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి ఏ6 టీపీసీసీ డెలిగేట్ నెంబర్, తంగెళ్లపల్లి రవికుమార్ ఏ5, ఏ1 గడ్డమీది మల్లేష్, ఏ2 పల్లెర్ల యాదగిరి, ఏ3 అవిశెట్టి నిఖిల్, ఏ4 మల్లీపోయిన బాలులను చేర్చుతూ 147, 148, 341, 436, 427, 353, 120బి ఆర్/డబ్ల్యూ 149 ఐపీసీ సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపగా 12 రోజుల అనంతరం.

# మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతి కంపు

(మొదటి పేజీ తరువాయి..)

బహిర్గతం అవుతుందని మండల ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. మరుగుదొడ్ల అక్రమాలకు సంబందించి వివిధ మార్గాలలో ప్రభాతవార్త సమాచారం సేకరించగా ,ఆసక్తికరమైన,విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి.

స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించాలని 2017-18ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం నిర్ణయించింది.అందుకు సంబందించి పూర్తి బాధ్యతలు ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్లకు అప్పగించారు.మరుగుదొడ్డి నిర్మించుకునే లబ్దిదారులకు ఒక్కోసారి రూ.6వేల చొప్పున రెండు విడతల్లో వారి ఖాతాల్లో సొమ్ము జమ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.ఆయా దశల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు తనిఖీ చేసి,నిర్మాణం ఉన్న మరుగుదొడ్డి వద్ద సంబంధిత లబ్దిదారుని నిలుచోబెట్టి ఫోటో తీసి, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి.తరువాత కార్యదర్శి, సంఘబంధం మహిళ, సర్పంచ్ సంతకం చేసి పరిశీలించి నిర్ణీత మొత్తాన్ని లబ్దిదారులకు చెక్కు మొత్తాన్ని మంజూరు చేయిస్తారు. మండలంలో మరుగుదొడ్లు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్‌కింద నిర్మాణానికి కోట్ల రూపాయలు మంజూరు చేయగా మండల అధికారులు,గ్రామస్థాయి ఫీల్డ్ అసిస్టెంట్లు చేతివాటం ప్రదర్శించి కోట్ల రూపాయలను మింగేశారు. మరుగుదొడ్లు నిర్మించి 4ఏండ్లు గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో ఒక వ్యక్తి అధికారులను నిలదీశాడు. మరుగుదొడ్ల బిల్లులు పూర్తి స్థాయిలో రూ.12వేలు చెల్లించామని అధికారులు ఆన్‌లైన్ పత్రాలు చూపడంతో అవాక్కాడు.తమకు బిల్లు ఇవ్వకుడా ఇచ్చినట్లుగా ఉండటం ఏమిటని కార్యాలయంలో అబ్దిదారులు అధికారులను బిల్లులకొరకు నిలదీయగా అసలు విషయం బయటకు పొక్కింది.చింతపల్లి మండలంలో 2018లో స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్ల నిర్మాణానికి సుమారు 34 గ్రామ పంచాయితీలలో 3,874 మంది లబ్దిదారులకు గ్రామాలలో మరుగుదొడ్లు లేనివారిగా గుర్తించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి మరుగుదొడ్ల నిర్మాణానికి మంజూరు చేసింది.ఇదే అదనుగా భావించిన మండల స్థాయి అధికారులు గ్రామాలలో ఉపాధిహామి పనులు నిర్వహించే ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు కుమ్మక్కై లబ్దిదారులకు రావాల్సిన సొమ్మును సుమారు కోటి రూపాయలవరకు స్వాహా చేశారు. కేంద్ర ప్రభుత్వం మరుగుదొడ్లు లేని నిరుపేదలకు మరుగుదొడ్ల నిర్మాణానికి విడతలవారిగా, నిర్మాణాన్ని పర్యవేక్షించి మొదటి విడతగా 6వేలు, నిర్మాణం పూర్తి అయినతరువాత 6వేల రూపాయల చొప్పున అందించింది, గ్రామాలలో అధికారులు లబ్దిదారులకు కొందరికి 6వేలు మాత్రమే చెల్లించి, బిల్లులు రాలేదనే సాకుతో నిర్మాణాలు పూర్తి చేసుకున్న నాలుగేండ్లనుండి కాలయాపన చేస్తున్నారు. 2018 సంవత్సరంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు 2019లోపే కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిర్మాణ బిల్లులు చెల్లించింది.మొదటి విడత 6వేలు లబ్దిదారులకు చెల్లించి , మరో 6వేల రూపాయలు మండల అధికారులు ,ఫీల్డ్ అసిస్టెంట్లు కుమ్ముక్కై మింగేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దస్త్రాలలో పూర్తి స్థాయిలో బిల్లులు వచ్చినట్లుగా ఆన్‌లైన్‌లో చూపిస్తుండగా క్షేత్రస్థాయిలోమాత్రం ఎక్కడా ఏ ఒక్క లబ్దిదారుడికి బిల్లులు అందలేదని అబ్దిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి అయిన తరువాత ఫీల్డ్ అసిస్టెంట్లు ధృవీకరణ అనంతరం గ్రామ పంచాయితీ ఖాతాలో డబ్బులు జమ చేస్తారు. ఈ వెసులుబాటును అవకాశంగా తీసుకుని కొంతమంది లబ్దిదారుల మరుగు దొడ్లు నిర్మాణం చేపట్టకున్నా నిర్మాణం జరిగినట్లు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. తమకు అనుగుణమైనవారు మరుగుదొడ్లు నిర్మించుకున్నా నిర్మాణం జరిగినట్లుగా ఆన్‌లైన్ చేసి నిధులు స్వాహా చేశారు.మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయకుండానే పూర్తి అయినట్లు బిల్లులు చెల్లించేసి నాకింత, నీకింత అన్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ,కార్యదర్శులు వాటాలు వేసుకుని నిధులు స్వాహా చేశారని మండల ప్రజలు,లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. పలు గ్రామాలలో సొంతంగా మరుగుదొడ్లు నిర్మించుకున్న వారి సొమ్మును సైతం మింగేశారు. అలాంటివారు డబ్బుల గురించి అడిగితే ఆర్థిక సంవత్సరం ముగియడంతో నిధులు మురిగిపోయాయని చెబుతూ వస్తున్నారు.

ఈ విషయంపై ఎంపిడివోను వివరణ కోరగా, ఆ వివరాలు ఎంపివో వద్ద ఉంటాయని సమాధానం ఇచ్చారు. ఎంపిఒను వివరణ అడుగగా గ్రామ పంచాయితీ అకౌంట్‌లో ఆ నిధులు జమ అవుతాయని ,మా వద్ద ఆ వివరణ లేదని తెల్పి చెప్పారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ తీసుకుని మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు పూర్తి స్థాయిలో నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని లబ్దిదారులు కోరుతున్నారు.



**ఏర్పుల యాదగిరి (క్రిష్టరాయనిపల్లి)**

క్రిష్టరాయినిపల్లి గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్మించిన మరుగుదొడ్లకు కొందరు లబ్దిదారులకు 12వేల రూపాయలు మాత్రమే చెల్లించారు. కొందరి పాత నిర్మాణాలపై కూడా అధికారులు బిల్లులు చెల్లించారు. అధికారులు స్పందించి లబ్దిదారుల కు న్యాయంచేయాలి



**కదారి వెంకటయ్య(చింతపల్లి)**

మరుగుదొడ్లు త్వరగా నిర్మించుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లు,అధికారులు చెప్పిన సమయానికి నిర్మించినప్పటికీ పూర్తిస్థాయిలో మాకు డబ్బులు అందలేదు,కేవలం 3వేలు మాత్రమే చెల్లించారు. ఇప్పటికి 4ఏండ్లు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.జిల్లా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి.



**పోలమోని యాదయ్య(కుర్మేడ్)**

నిర్మాణం చేపట్టి 5సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకూ ఒక్క రూపాయికూడా బిల్లు మంజూరు కాలేదు.నిర్మాణం చేపట్టిన తరువాత కూడా ఫీల్డ్ అసిస్టెంట్లు,కార్యదర్శులు, మంచిగా నిర్మాణం చేపట్టావని అభినందించినా అధికా రులు బిల్లుల కోసం నేటివరకు తిరుగు తున్నా నేటివరకు మంజూరు కాలేదు.నా మరుగుదొడ్ల బిల్లు పూర్తిస్థాయిలో మంజూరు అయినట్లు ఆన్‌లైన్‌లో చూపిస్తున్నా నాకు రాలేదు.నా బిల్లులు ఎవరు కాజే శారో జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి నాకు న్యాయం చేయాలి.

# యువత సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## లక్షకు పైగా ఉద్యోగాలు భర్తీ

## ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతోనే హక్కుల సాధన

## పోలీస్ 2కె రన్‌లో మంత్రి జగదీష్‌రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. పెద్ద ఎత్తున యువతీ యువకులు, అధికారులు, పోలీసులు పాల్గొన్నారు. కొత్త బస్టాండ్ నుండి సద్దుల చెరువు, ట్యాంక్ బండ్ వరకు 2కె రన్ నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. తెలంగాణలోని యువతీ యువకులకు మెరుగైన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. లక్షకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. ఎన్నో నోటిఫికేషన్లు జారీ చేసినందున యువతీ యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమై ఉద్యోగాలు సాధించుకోవాలన్నారు. స్టడీ సెంటర్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతోనే హక్కులు సాధించుకోగలిగామన్నారు. తెలంగాణ తరహా పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. సంక్షేమం కోసం సంవత్సరానికి రూ. 65 వేల కోట్లు ఖర్చు పెడుతున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమేనన్నారు. తెలంగాణ ఫలితాలను అందిపుచ్చుకుని యువతీ యువకులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఐటి రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు మెరుగయ్యాయన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, ఉన్నత విద్య కోసం స్కాలర్‌షిప్‌లు నిరుపేద విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. జోనల్ విధానంలో సీఎం కెసిఆర్ సమూల మార్పులు తెచ్చారన్నారు. జోనల్ విధానాన్ని ప్రక్షాళన చేయడంతో ప్రయోజనం కలిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరుతున్నాయన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటుతో యువతకు వైద్య విద్య అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, జడ్పీ వైస్ చైర్మన్ గోవిందు వెంకటనారాయణగౌడ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ రామానుజులరెడ్డి పాల్గొన్నారు.

# ఈవిఎం వివిప్యాట్‌ల భద్రతకు చర్యలు: కలెక్టర్

యూనిట్లు, 1783 వివిప్యాట్‌లను కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ పరిశీలించారు. ఎలక్షన్ కమీషన్ నిబంధనల మేరకు ఓటింగ్ యంత్రాలకు ఎఫ్ఎల్‌సి ఈ నెల 12 నుండి 25 వరకు 14 రోజుల పాటు చేపట్టనున్నట్లు తెలిపారు. పోలీస్ బందోబస్తుతో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న 105 మందిని 15 బృందాలుగా నియమించి 14 రోజుల పాటు విధులు నిర్వహించేలా ఆదేశించామన్నారు. ఎఫ్ఎల్‌సి పర్యవేక్షణ డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారిగా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ వ్యవహరిస్తారన్నారు. ఈసిఐఎల్ నుండి వచ్చిన 12 మంది ఇంజనీర్లు ఓటింగ్ యంత్రాలకు ఎఫ్ఎల్‌సి నిర్వహిస్తారన్నారు. యంత్రాల తనిఖీ అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్రకుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖజానాల కాసుల నిల్

(మొదటి పేజీ తరువాయి..)

కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎన్నో వ్యయప్రయాసాలు ఎదుర్కొని తూకం వేసిన ధాన్యాన్ని ఎగుమతి చేస్తే దిగుమతి చేసుకోవడానికి మిల్లర్లు సవా లక్ష కొర్రీలు పెడుతున్నారు.తాలు, తరుగుల పేరుతో బస్తాకు రెండు కిలోల చొప్పున, క్వింటాలుకు 5 కిలోల చొప్పున వరి ధాన్యాన్ని కటింగ్ చేస్తే తాము రెక్కలు ముక్కలుగా చేసుకుని పండించిన శ్రమకు ఫలితం దక్కకుండా పోతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితి ఈ మండలంలో అనేకం ఉన్నాయి. కొంతమంది మిల్లర్లు నిజాయితీగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు వచ్చిన దాన్యాన్ని సకాలంలో దిగుమతి చేస్తున్న మరికొన్ని మిల్లు యజమానులు మాత్రం దీపం ఉన్నప్పుడు ఇల్లు చక్కదిద్దుకోవాలన్న చందంగా తరుగు, తాలు గింజల పేరుతో క్వింటాలుకు 5 కిలోల చొప్పున ధాన్యాన్ని దోచుకుంటున్న సంఘటనలపై వంద మంది రైతులు తిరగబడితే తమ ప్రభుత్వానికి ఎగుమతి చేయాల్సిన తూకం రావడం లేదని మీ ధాన్యం మాకొద్దంటూ లారీలు నుండి దిగుమతి చేయకుండా రోజుల తరబడి నిలుపుదల చేస్తుండడంతో గత్యంతరం లేక అన్నదాతలు మిల్లర్ల చేతులు పట్టుకుని దింపించుకోవాల్సిన దుస్థితి ఈ ప్రాంతంలో నెలకొన్నది. ఇది ఇలా ఉంటే ఉమ్మడి జిల్లా వ్యాపనంగా 968 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో నల్గొండ జిల్లాలో 346, సూర్యాపేట జిల్లాలో 296, యాదాద్రి భువనగిరి జిల్లాలో 326 చొప్పున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉండగా 3.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది. గుండాల మండలంలోని 16 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకాలు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా తీసుకుపోయిన ధాన్యం లోడ్ నాలుగు రోజులు గడిస్తే తప్ప ధాన్యం దిగుమతి చేయలేని పరిస్థితి దాపురించడంతో తాను ఎలా లారీలను కొనుగోలు కేంద్రం వద్దకు పంపగలుగుతానని తన గోడు రైతుల ముందు వెళ్లబోసుకోక తప్పడం లేదు. ఉరిమే ఉరుములను చూసి అన్నదాతలు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని రైతులు కోరుకుంటున్నారు.

# పది సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

సూర్యాపేట జిల్లాలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో 1354 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరగనున్నాయి. సామాన్య శాస్త్రం పరీక్ష మా త్రం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:50 గంటల వరకు జరుగుతుంది. భౌతిక, జీవశాస్త్రం పరీక్ష ఒకే రోజు జరుగుతుంది. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించారు. వారికి శిక్షణ కూడా ఇచ్చారు. పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని శిక్షణలో సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇన్విజిలేటర్ల నియామకం కూడా పూర్తి అయింది. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగు నీరు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించనున్నారు. 9:30 గంటల వరకు పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను అనుమతిస్తారు. ఆ తరువాత అనుమతించరని అధికారులు పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడదు. గత ఏప్రిల్‌లో నిర్వహించిన వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులు మే నెలలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీకి పరీక్ష ఫీజు చెల్లించారు. హాల్ టిక్కెట్స్ కూడా వచ్చాయి. ఎస్ఎస్‌సి బోర్డు వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు అందుబాటులో ఉంచారు. వెబ్‌సైట్ నుండి కూడా విద్యార్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. గత విద్యా సంవత్సరం జిల్లాలో 89.93 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫెయిలైన విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించి అడా ్వన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యారు. సూర్యాపేటలో రెండు, హుజూర్‌నగర్, కోదాద, తుంగతుర్తిలో ఒక్కొక్క పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఫెయిలైన విద్యార్థులు గత నెల రోజుల నుండి ఫెయిలైన సబ్జెక్టులు రాసేందుకు సిద్ధమవుతున్నారు. విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా ఉండేందుకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా సోమవారం వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభించారు. జిల్లాలోని 23 మండలాల్లో ప్రభుత్వ, కెజిబివి, మోడల్ స్కూల్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. తరగతులు ప్రారంభించనున్నందున పాఠశాలల పునఃప్రారంభం రోజునే పుస్తకాల పంపిణీ చేపట్టారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ కూడా అందజేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాలల్లో యోగా నిర్వహించేలా పీరియడ్స్‌ను కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ నుండి ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. యోగాకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపధ్యంలో పాఠశాలల్లో కూడా అమలు చేయనున్నారు. ఈ నెలాఖరు నాటికి పూర్తి స్థాయి పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసి తరగతులను ముమ్మరంగా నిర్వహించనున్నారు.

## రాష్ట్ర రైతు సంఘం శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

కోదాడ టౌన్, జూన్ 12 ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై నిరంతరం రైతుల పక్షాన నిలబడి పోరాడుతున్నది తెలంగాణ రైతు సంఘమని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో రైతు సంఘం రాష్ట్ర శిక్షణా తరగతుల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జూన్ 14 నుండి 16వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావు పేటలో జరిగే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర శిక్షణా తరగతులను జయ ప్రదం చేయాలన్నారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసి కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పే చర్యలకు పూనుకుందని, దీని కోసం వ్యవసాయ సంస్కరణల పేరుతో మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చిందన్నారు. నల్ల చట్టాల రద్దు కోసం అఖిల భారత కిసాన్ సభ నేతృత్వంలో 56 సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీ కేంద్రంగా 13 నెలల పాటు వీరోచితంగా పోరాటాన్ని కొనసాగించామన్నారు. రైతు ప్రభుత్వంగా గొప్పలు చెప్పుకుంటున్న కెసిఆర్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫల మైందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ముత్యాలు, సైదులు, వెంకన్న, కాటయ్య, ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోని గౌడ కులస్తులు బీసీలు కాదా?

మర్రిగూడ, జూన్ 12 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలకు చేయూత కింద అందజేస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం కార్యక్రమానికి గౌడ కులస్తులను బీసీ కులాల జాబితాలో ప్రకటించకపోవడం సరైంది కాదని మండల పరిధిలోని ఎరుగండ్లపల్లి గ్రామశాఖ గౌడ సంఘం అధ్యక్షుడు జమ్ముల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో గౌడ కులస్తుల పాత్ర కీలకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఏ ఒక్క పథకంలో కల్లు గీత వృత్తిదారుల ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. గౌడ కులస్తులు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నారని, గౌడ కులస్తులకు వెంటనే గౌడబంధు పథకాన్ని వెంటనే ప్రవేశపెట్టి అమలు చేయాలన్నారు. అదే విధంగా టిఎఫ్‌టి, సొసైటీ ఉన్న గ్రామాల్లో ఐదెకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి ఈత, తాటి, ఖర్జూర వంటి చెట్లను నాటించి ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గౌడ కులస్తులను విస్మరించిన ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. వచ్చే ఎన్నికల్లో గౌడ కులస్తులంతా సంఘటితంగా ఏకమై ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి గౌడ కులస్తులకు ఉపాధి కోసం గౌడ బంధును ప్రవేశపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఖమ్మం బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయాలి

కోదాడ టౌన్, జూన్ 12 ప్రభాతవార్త




ఈ నెల 15న ఖమ్మంలో జరిగే బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయాలని యగ్గని నరసింహసాగర్ పిలుపునిచ్చారు. సోమవారం బిజెపి పట్టణ ఇంచార్జి సాతులూరి హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశ ంలో ఆయన మాట్లాడుతూ కోదాడ పట్టణం ను ండి భారీ సంఖ్యలో కార్యకర్తలు సమూహామై సభను విజయవంతం చేయాలన్నారు. పార్టీలో కింది స్థాయి నుండి కష్టపడి ఎదగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, బొలిశెట్టి కృష్ణయ్య, చల్లా వెంకటకృష్ణ, దుగ్గి వెంకటేష్, పోల సురేష్, కొండ్ల రవికుమార్, రౌతు కళ్యాణ్, పిడతల శంకర్, ఉల్లెందుల సతీష్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కోటకొమ్ముల భాగ్యలక్ష్మి, ఏపూరి గణేష్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలకు ముస్తాబైన మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రి

మర్రిగూడ, జూన్ 12 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 14న వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మును గోడు నియోజకవర్గ స్థాయిలో మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో జరగనున్నాయి. నియోజకవర్గ స్థాయిలోని చండూరు, చౌటుప్పల్, నారాయణ పురం, మునుగోడు, మర్రిగూడ, గట్టుప్పల్, నాంపల్లి మండలాలకు చెందిన 450 మందికి పైగా వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు మరో 600 మందికి పైగా ఉత్సవాలలో పాల్గొంటున్నట్లు అధికారక సమాచారం. ఈ కార్యక్రమ నిర్వహణకు డిటిసివో కళ్యాణ్‌చక్రవర్తి ఇంచార్జిగా వ్యవహరిస్తున్నారు. కనీసం 1200 మందికి పైగా నియోజకవర్గ స్థాయిలో స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అయితే ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నియోజకవర్గ స్థాయిలో ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమాలు నిర్వహించాలి. అదే రోజున శుభకార్యాలు అధికంగా ఉండడంతో ఫంక్షన్ హాల్ దొరకలేదు. అందువల్ల ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రి ఐదెకరాల ఆవరణలో అధికారులు కార్యక్రమ నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఉత్సవాలు, సమావేశాలకు మాత్రం మర్రిగూడ ఆసుపత్రిని వినియోగించి, అధికారులు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి కేంద్ర బిందువుగా ఎన్నుకోవడం ఎంత వరకు సమంజసమో 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ఇక్కడ కొనసాగించకుండా చౌటు ప్పల్‌కు తరలించడం ఏ మాత్రం సమంజసం కాదని మండల ప్రజలు, యువజన సంఘాల సభ్యులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇ మెరుగైన వైద్యం అందించడానికి వైద్యుల కొరత తీవ్రంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సదుపాయాలు కల్పించి, మెరుగైన వైద్యం సేవలు అందించేలా చూడాలని ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి చొరవ చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నిడమనూరు, జూన్ 12 ప్రభాతవార్త



గత మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం అధికారుల నిర్లక్ష్యం కారణంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఎంపిపి బొల్లం జయమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పెద్దమాము యాదయ్య మండలంలోని తుమ్మడంలో మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదని ప్రజలు ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నారని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. గత మూడు సంవత్సరాలు నుండి నీళ్లు కావాలని అడుగుతున్నా స ంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ గ్రీష్మారెడ్డి మాట్లాడుతూ ఈ విషయంలో సర్పంచ్‌దే పూర్తి బాధ్యత అని సమాధానమిచ్చారు. అధికారిణి నిర్లక్ష్యపూరిత సమాధానమిస్తున్నారని ఆయన ఎంపిపి ముందు వాపోయారు. ప్రజా ప్రతి నిధులు సమావేశానికి పూర్తి స్థాయిలో హాజరు కాకపోవడంతో సమావేశం వెలవెల బోయింది. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండు గను ఘనంగా నిర్వహించిన ఎంపిపి, ఎంపిడీవోలకు మత్స్యశాఖ ఏఈ సల్మాన్‌రాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, ఏఓ మునికృష్ణయ్య, ఎంపిటిసి భాస్కర్, నాగేంద్ర నారాయణ, రాణి రమేష్, రాధ, గుడిష శంకర్, సీడీపీవో గంధం పద్మావతి, సతీష్, ఏపీఎం నర్సింహా, రాధ, కృష్ణ, సైదాబేగం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంధు ధరఖాస్తు కోసం మీ సేవా కేంద్రాల వద్ద జనం జాతర

మర్రిగూడ, జూన్ 12 ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఎన్నికల ముందు బీసీ బంధు ఉపాధిని ఎర వేయడంతో మీ సేవా కేంద్రాల ముందు ధరఖాస్తుల కోసం గుంపులు గుంపులుగా జనం జాతర మొదలైంది. బీసీలల కులవృత్తిదారులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తామని సీఎం కెసిఆర్ మాటలకు తలొగ్గి కుల వృత్తిదారులు, నిరుద్యోగులు మండుటెండలను సైతం లెక్క చేయకుండా తహసీల్దార్, మీ సేవా కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఊరికొక కోడి, ఇంటికో ఈక పంచిన చందాన అధిక సంఖ్యలో ఉన్న బీసీలను మభ్యపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వ యోచన విధానాన్ని పలువురు తప్పు పడుతున్నారు. ఏది ఏమైనా బిసి సంక్షేమంలో గౌడ కులస్తులకు ప్రభుత్వం చోటు కల్పించలేదని మీ సేవా కేంద్రాల నిర్వాహకులు గౌడ కులస్తుల నుండి ధరఖాస్తులను తీసుకోపోవడం కొసమెరుపు. దీంతో గౌడ కుల సంఘాల నాయకులు ప్రభుత్వ తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, దుస్తుల పంపిణీ

కనగల్, జూన్ 12 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం మండల విద్యాధికారి తరి రాములు చేతుల మీదుగా విద్యా ర్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు కోటయ్య, ఎస్ఎంసి చైర్మన్ కృష్ణ, ఉపాధ్యాయులు రోహిణి, సంధ్య, సుజాత, ఫాహిమిద పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

మర్రిగూడ, జూన్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని అంతంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాతంగి రవీందర్ తండ్రి మైసయ్య ఆదివారం రాత్రి అనా రోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ సోమవారం రవీందర్ నివాసానికి వెళ్లి ఆయన మృతి పట్ల నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నేనావత్ బంతిలాల్‌నాయక్, ఉపసర్పంచ్ వీరమళ్ల రాజుగౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు భీమనపల్లి మల్లేష్, జంపాల రామచంద్రు, గజ్జి అంజయ్యగౌడ్, భీమనపల్లి సత్తయ్య, జంగయ్య, వెంకులు, జెట్టి గణేష్, యువజన నాయకులు జంగిలి నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలి

**నడిగూడెం, జూన్ 12 ప్రభాతవార్త**

ఈ నెల 15న ఖమ్మంలో జరిగే బిజెపి బహిరంగ సభకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వస్తున్నందున అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు. రత్నవరం గ్రామంలో సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి చైతన్యపరచాలన్నారు. మహిళల సంక్షేమానికై కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఖమ్మం బహిరంగ సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామమందిర పున:నిర్మాణ పనులకు శంఖుస్థాపన

**కోదాడ టౌన్, జూన్ 12 ప్రభాతవార్త**



పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న పురాతన రామ మందిరాన్ని అత్యాధునిక సుందరంగా తీర్చిదిద్దడంలో భాగంగా సోమవారం శంఖుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ ఆలయ పునఃనిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసి మాట్లాడుతూ పూర్వీకుల కాలంలో నిర్మించినటువంటి రామ మందిరంని మళ్లీ అత్యాధునిక కట్టడంగా నిర్మించడం శుభ సూచికమని, దీంతో పాటు ముత్యాలమ్మ తల్లి గుడిని కూడా నిర్మించు కోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా మందిర నిర్మాణం తరువాత జరగబోయే బొడ్రాయి మహోత్సవాన్ని గ్రామ ప్రజలందరూ కుల మత భేదాలు లేకుండా సుఖసంతోషాలతో ఉత్సవాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుపుకోవాలని సూచించారు. మందిర నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కందుల చంద్రశేఖర్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కంఠ మహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

**కోదాడ రూరల్, జూన్ 12 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో శ్రీ కంఠ మహేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు యాగాలు నిర్వహించి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, పిఏసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, నారగోని శంకర్‌గౌడ్, కెఎల్ఎన్ ప్రసాద్, పెండెం శ్రీనివాస్‌గౌడ్, బెల్లంకొండ నాగేశ్వరరావుగౌడ్, గౌడ సంఘం నాయకులు, శివ మాలధారులు పాల్గొన్నారు.

## ఎస్ఐను కలిసిన బిఆర్ఎస్ యువజన నాయకులు

**చిట్యాల, జూన్ 12 ప్రభాతవార్త**

చిట్యాల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రవిని భారతీయ రాష్ట్ర సమితి యువజన సంఘ అధ్యక్షుడు చిత్రగంటి ప్రవీణ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దుబ్బాకను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల, జూన్ 12 ప్రభాతవార్త**



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సోమవారం చిట్యాల పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. దుబ్బాక నరసింహారెడ్డిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పోకల దేవదాసు, పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, గార్లపాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**మర్రిగూడ, జూన్ 12 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 13న మునుగోడు నియోజకవర్గ స్థాయిలో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జైహింద్ ఫంక్షన్ హాల్‌లో జరిగే మహిళా సంక్షేమ దినోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. మహిళా ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గృహిణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.


## మహిళా సంక్షేమ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**సూర్యాపేట రూరల్, జూన్ 12 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 13న జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వద్ద జరిగే మహిళా సంక్షేమ దినోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని మహిళా, శిశు, వయోవృద్ధుల, వికలాంగుల శాఖ జిల్లా పిడి జ్యోతి పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పాల్గొంటారని ఆమె తెలిపారు. మహిళా ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గృహిణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిబ్బందికి, అంగన్‌వాడీ టీచర్లకు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో కిరణ్మయి, సూపర్‌వైజర్లు, సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుబ్బాక జన్మదిన వేడుకలు

**చిట్యాల, జూన్ 12 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ నాయకుడు దుబ్బాక నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కనకదుర్గమ్మ దేవాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ రెముడాల లింగస్వామి, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, రెముడాల మధు, జంపాల వెంకన్న, ముత్తిరెడ్డి, వినయ్, శ్రీకాంత్, శ్రీనాథ్, శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయిలో మహిళా సంక్షేమ దినోత్సవం

**ప్రభాతవార్త, సూర్యాపేట**

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 13న మహిళా సంక్షేమ దినోత్సవాన్ని నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో పాత వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో, తుంగతుర్తి నియోజకవర్గంలో శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో, కోదాడ నియోజకవర్గంలో ఆర్‌విబి ఫంక్షన్ హాల్‌లో, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో లక్ష్మీనర్సింహ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, మహిళలు, ప్రజలు, మహిళా ఉద్యోగులంతా హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన

**ప్రభాతవార్త, సూర్యాపేట**

ఈ నెల 14 నుండి 26 వరకు పోలీస్ ఉద్యోగ అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. క్వాలిఫై అయిన అభ్యర్థులు అడ్మిట్ కార్డులో పేర్కొన్న తేదీల్లో జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ధృవపత్రాల పరిశీలనకు హాజరు కావాలన్నారు. 5968 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అన్ని సర్టిఫికెట్లను తెచ్చుకోవాలన్నారు. ఎడిట్ ఆప్షన్‌లో వివరాలు నమోదు చేసుకున్న అభ్యర్థులు అందుకు సంబంధించిన వివరాలు, రశీదు, చలానా తప్పకుండా తెచ్చుకోవాలన్నారు. రోజుకు 600-700 మంది అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలనకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. అడ్మిట్ కార్డులో

## ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల, జూన్ 12 ప్రభాతవార్త**

మండలంలోని నేరెడ గ్రామానికి చెందిన వడ్డేపల్లి మారయ్య ఇటీవల మృతి చెందారు. దశదినకర్మ నిమిత్తం ఆయన కుమారుడు వడ్డేపల్లి శ్రీనివాస్‌కు బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని సోమవారం చిట్యాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, వడ్డేపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల కవులకు సన్మానం

**చిట్యాల, జూన్ 12 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి నల్లగొండలో జరిగిన సాహిత్య సమ్మేళన కార్యక్రమంలో చిట్యాల పట్టణానికి చెందిన కవులు మిర్యాల ప్రకాష్, పగిడిపాటి నరసింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం నగదును పురస్కారంగా అందజేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు వారిని అభినందించారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**నేరేడుచర్లటౌన్ జూన్ 12 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 12న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో శంకరయ్య సోమవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఉదయం 11 గంటలకు ఎంపిపి లకుమళ్ల జ్యోతి అధ్యక్షతన నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 12 ప్రభాతవార్త

దేశానికి రోల్ మోడల్‌గా సిం కెసిఆర్ తెలంగాణను అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ కార్యక్రమాన్ని స్థానిక ఇందిర చౌరస్తా నుండి గాంధీపార్క్‌సెంటర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని 10వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్నఅభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలందరికీ తెలియబరుస్తూ నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ సేవలు భేష్ అని, రాష్ట్రంలో ఎక్కడ ఏ మారుమూల ప్రాంతంలో క్రైమ్ జరిగినా తక్షణమే గుర్తించే అత్యాధునిక టెక్నాలజి,సిసి కెమెరాల ఏర్పాటు, తెలంగాణ రాష్ట్రంలో అన్ని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసి కేసులను త్వరగా పరిష్కరిస్తున్నామన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కె రన్‌లో ప్రజా ప్రతినిధులు, యువతీ యువకులు, అధికారులు పాల్గొనడం అభినందనీయమన్నారు.



అనంతరం గాంధీపార్క్‌సెంటర్‌లో నిర్వహించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో దశాబ్ది ఉత్సవాల కన్వీనర్ డిపివో యాదయ్య, సిఐ రామలింగారెడ్డి, 7 మండలాల ఎస్‌లు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడివోలు, తహసిల్దార్లు, ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# బిసి రుణ దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలి

**- బిసి హక్కుల సాధన సమితి నేత చిలకరాజు శ్రీను**

నేరేడుచర్లటౌన్ జూన్ 12 ప్రభాతవార్త

బిసి రుణాల దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలని బిసి హక్కుల సాధన సమితి నాయకుడు చిలకరాజు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తుల వారికి అందించే రూ.లక్ష రుణ దరఖాస్తులను ఈనెల 20వ వరకు మాత్రమే స్వీకరిస్తామని ప్రకటించిందని అన్నారు. కానీ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు పొందడానికి తహసిల్దార్ కార్యాలయంలోను, మీసేవా కేంద్రాల్లోను



ఆలస్యమవుతున్నందున దరఖాస్తుల స్వీకరణ తేదిని ఈనెలాఖరు వరకు పొడిగించాలని కోరారు. రుణ సదుపాయం కొరకు అతి తక్కువ సమయాన్ని కేటాయించగా, కులవృత్తుల వారు దరఖాస్తు చేసుకునేందుకు చేసే వృత్తి పనులను వదిలేసి తహసిల్దార్ కార్యాలయాలు, మీసేవా కేంద్రాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. సర్వర్ పని చేయడం లేదని, అలాగే ఎన్నికల ప్రక్రియ కోసం తహసిల్దార్ సిబ్బంది జిల్లా కలెక్టర్ కార్యాలయంక వెళ్లడంతోపాటు రెండవ శనివారం, ఆదివారం రావడంతో కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు వచ్చే పరిస్థితి కానరావడం లేదని, అందువల్ల దరఖాస్తు స్వీకరణ తేదిని ఈనెలాఖరు వరకు గానీ, వచ్చే నెల మొదటి వారం వరకు గానీ పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలకరాజు పట్టాభి, రాచూరి సాయికిరణ్, చిలకరాజు రవి, గోలి దుర్గయ్య, పగిళ్ల వీరబాబు, విష్ణు, దీకొండ కమల్, రమేష్, కిరణ్ తదితరులున్నారు.

# ప్రైవేట్ వద్దు.. సర్కారే ముద్దు

నేరేడుచర్లటౌన్ జూన్ 12 ప్రభాతవార్త

సకల సౌకర్యాలు, నిష్ణాతులైన ఉపాధ్యాయులతో ఉచితంగా నాణ్యమైన విద్యను అందించే సర్కార్ బడులే ముద్దుఅని ప్రైవేట్ బడులు వద్దని మండలంలోని పలు గ్రామాలలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బృందాలుగా ఏర్పడివిస్తృతస్థాయిలో ప్రచారం చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మండలంలోని దిర్శించర్ల ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, కట్ట మాధవితోపాటు ఉపాధ్యాయ బృందం గ్రామంలో ర్యాలీలు నిర్వహించి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రైవేట్ పాఠశాలలలాగా వేల రూపాయల ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా బోధిస్తున్నామని, విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఉచితంగా పుస్తకాలు, దుస్తులు, నోట్‌బుక్స్‌తో పాటు ఉచితంగా మధ్యాహ్న భోజనం పంపిణీ చేస్తున్నందున ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించి వారిబంగారు భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, యాదగిరి, వెంకటలక్ష్మి, స్వాతి, కోటిరెడ్డి, వెంకటకృష్ణ, శంకర్ తదితరులున్నారు.



# శ్రీస్వయంభు ఆలయమునకు వాటర్‌ప్లాంట్‌ను బహుకరించిన ఆవుల సైదులు దంపతులు

మేళ్ళచెరువు జూన్ 12 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం రూ.60వేల విలువ గల వాటర్‌ప్లాంట్‌ను భక్తులు ఆవుల సైదులు దంపతులు బహుకరించారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ మర్యాదలతో ఆశీర్వదించి సత్కరించారు. సోమవారం సందర్భంగా ఆలయంలో మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, కుంకుమార్చనలు, పంచామృత అభిషేకములు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భక్తులందరికీ ఉచిత భోజనం ఏర్పాటు చేసిన ఊటుకూరు లక్ష్మిపతి దంపతులను ఆలయ మర్యాదలతో ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఆలయ చైర్మన్ వజ్రా వెంకటరెడ్డి, సిద్ధం వెంకటరత్నం, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ఆలయ అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# వెంకటరామాపురం జిపి భవనం నిర్మాణమునకు రూ.10లక్షలు మై హోం విరాళం

మేళ్ళచెరువు జూన్ 12 ప్రభాతవార్త



మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో సోమవారం నూతన గ్రామపంచాయితీ కార్యాలయ భవనమును నిర్మించేందుకు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేసేందుకు మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ వారురూ.10లక్షల విరాళం చెక్కును ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు చేతుల మీదుగా సర్పంచ్ బేత కల్పన వీరనాగిరెడ్డికు అందజేశారు. మై హోం యజమానులకు సర్పంచ్ దంపతులు, పాలకవర్గ సభ్యులు, గ్రామపెద్దలు, గ్రామప్రజలుకృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మై హోం అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, శ్రీహరి, కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్, ఉపసర్పంచ్ షేక్ కరీంసాహెబ్, వార్డుసభ్యులు జాన్ సుభాని, బేత పున్నమ్మ, షేక్ సైదాబి, చినపంగు రాములమ్మ, బేత వెంకట రెడ్డి, కందుల సంధ్య, కలసాని లక్ష్మితో పాటు గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శానంపూడి సహకారంతో గ్రామాలు సమగ్రాభివృద్ధి

**- కల్లూరు సర్పంచ్ నాగరాజు**

నేరేడుచర్లటౌన్ జూన్ 12 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహకారంతో గ్రామాలు సమగ్రాభివృద్ధి చెందుతున్నాయని కల్లూరు గ్రామ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు ప్రశంసించారు. కల్లూరు గ్రామంలో పంచాయితీ నిధులు సుమారు రూ.6లక్షలతో సిసిరోడ్డు, కల్వర్టు పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో కల్లూరు గ్రామంలో దాదాపు మౌలిక సమస్యలన్నీ పరిష్కారమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి నందిపాటి నాగవేణి గురవయ్య, మాజీ సర్పంచ్ మేకపోతుల శ్రీనివాస్‌గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొంజేటి కరుణాకర్‌రావు, చెరువు సొసైటి చైర్మన్ బుడిగె రంగయ్య, పంచాయతీ కార్యదర్శి పద్మ, బుడిగె రోశయ్య, వార్డు మెంబర్లు గజగంటి సంతోష, రెడపంగ ఉపేంద్ర, కోడాటి కృష్ణయ్య, మేకపోతుల నాగరాజు, గుడుగుంట్ల వెంకటేశ్వర్లు, చామకూరి హుస్సేన్, బుడిగె వెంకన్న, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ధ్వజస్థంభ ప్రతిష్ట

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 12 ప్రభాతవార్త



మండలంలోని వేపలసింగారం గ్రామంలో సోమవారం కళ్యాణ వెంకటేశ్వరస్వామివారి ఆలయ ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు ధ్వజ స్థంభ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ముడెం గోపిరెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైరమ్మన్ కడియం వెంకటరెడ్డి, గ్రామసర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజెపి ప్రభుత్వం

## సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి సముద్రలింగాపురంలో కాంగ్రెస్ జెండా పండుగ



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

తొమ్మిది సంవత్సరాల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో స్థాపించిన ప్రభుత్వ సంస్థలను అమ్ముతూ ఈ దేశాన్ని అమ్మకానికి పెట్టిన ఘనత బిజెపి ప్రభుత్వానిదని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి ఆరోపించారు. మండల కాంగ్రెస్ పార్గీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం సముద్రలింగాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ జెండా పండుగలో కెకె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కులాలు, మతాలు పేరు మీద రాజకీయాలు చేయడం తప్ప ఈ దేశానికి బిజెపి చేసింది శూన్యమని విమర్శించారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం ౦ైతు విద్యార్థి, కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు అవలంభిస్తూ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి తన సొంత ఎజెండాను కెసిఆర్ ముందుకు తీసుకెళ్తున్నారని ద్వజమెత్తారు. రాబోయే రోజుల్లో ఇలాంటి పరిమాణామాలు రాజ్యాంగానికి హానికలిగే విధంగా ఉన్నాయని మండ పడ్డారు. 16వేల కోట్ల విగులు బడ్జెట్ ఉన్న ఈ రాష్ట్రాన్ని తొమ్మిది సంవత్సరాలలో 5లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత కెసిఆర్‌దని ఆరోపించారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాటాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి నట్టంకట్టి ప్రజాస్వామిక పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత యువకులు, రైతులు, కర్షకులమీదనే ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పర్శరాములు, లచ్చయ్య, ప్రభాకర్, గంగీ స్వామి, కిషన్‌గౌద్, మేడ భాస్కర్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలను దర్శించుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

అంతర్గాం మండలం బ్రహ్మణపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మడ్డి తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామగుండం నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండేలా దీవించాలని ఆయన గ్రామ దేవతలను వేడుకున్నారు. అనంతరం ఆయనను కమిటీ వారు శాలువాతో సత్కరించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, అభిమానులున్నారు.

# యువత ఉద్యోగాలపై దృష్టి సారించాలి : కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

## విజయవంతంగా 2కే రన్



*కోరుట్ల, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఎన్నోరకాల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స వం దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా కోరుట్ల, మెట్‌పల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డైమండ్ రెస్టారెంట్ నుండి నందీ చౌరస్తా వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో ఎన్నో ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇస్తునా ్నరని, నిరుద్యోగులకు ఉద్యోగాలు సాధించేందకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత ్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని, సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, నిర్వహించే ప్రతి కార్యక్రమం విజయవంతం చేస్తున్న ప్రజలకు, యువకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతరం డీఎస్పీ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి 2కే రన్‌లో పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మెన్ అన ్నం లావణ్యఅనీల్, కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్‌లతో పాటూ మెట్‌పల్లి సీఐ, కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి, మేడిపల్లి, కథలాపూర్‌లు ఎస్సైలు, యువజన సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులోని 1991పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వమించారు. ఈ సందర్భంగా చిన్ననాటి విద్యార్థులు గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కోడూరి రామకృష్ణ, మహేష్, శ్రీపతిరావు, ప్రకాష్, నవీన్, కోటేష్, రాజు, వెంకటేశ్, హరిప్రసాద్, రవి, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి చేయుత

## పుస్తెమట్టెలు అందచేస్తున్న బిజెపి నాయకులు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన అలకుంట రాజు-లక్ష్మీ మేనకోడలు రాజేశ్వరి వివాహనికి తన వంతు సహాయంగా జిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ సోమవారం పుస్తెమట్టెలు, గాజులు, పట్టుచీర అందచేశారు. రాజేశ్వరి తల్లితండ్రులు ఇరువురు మృతిచెందగా మేనమామ రాజు పెంచి పెద్దచేసి పెళ్లి చేస్తున్న తరుణంలో తనవంతు కానుకగా సహాయాన్ని అందచేశారు. కార్యక్రమంలో జిల్లా ఓబిసి కార్యదర్శి మేకార్తి శ్రీనివాస్, మైనార్గీ మండల శాఖ అధ్యక్షులు అన్వర్‌పాష, నాయకులు బోదాసు స్వామి, శనిగరం సర్వోత్తం, తోట్ల మల్లేశం, ఓరుగంటి ఎల్లయ్య, ఎర్ర భాస్కర్, గోగుల రాజు, బాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాదళ్ సభ్యుని రక్తదానం

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని విజయ్ ఆస ్పత్రిలో చికిత్స పొందుతున్న మాదాపూర్ గ్రామానికి చెందిన వెల్లుల్ల రజిని, హారిక అనే రోగులకు అత్యవసరంగా రక్తం అవసమని తెలిపారు. రోగి బంధువులు ల్యాబ్ టెక్నీషియన్ తిరుపతి కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజును సంప్రదించాడు. స్పందించిన నాగరాజు యువకుడు చిలుక హరీష్ రక్తదానం చేసి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన హరీష్‌ను ఆస్పత్రి సిబ్బంది, రోగి బంధువులతో పాటూ సేవాదళ్ సభ్యులు అభినందిచారు.

# సెల్‌ఫోన్ దొంగల అరెస్టు రిమాండ్

*గంభీరావుపేట, ప్రభాతనార్త:*



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో ఒక ఇంట్లో దొంగతనానికి పాల్పడిన ఇరువురు వ్యక్తులను పట్టుకుని సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎఎస్సై ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. పెట్రోలింగ్‌లో భాగంగా దొంగతనానికి పాల్పడిన కామారెడ్డి జిల్లా బీబీపేట మండలానికి చెందిన కుమ్మరి ఈశ్వరప్రసాద్, మగ్గ్రి దుర్గారావులను పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు వివరించారు. వీరు గతంలో పలు దొంగతనాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు.

# ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలి

## ఎస్సై మహేష్

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

తెలంగాణ దశాబ్ది ఉత్స వాలను పురస్కరించుకుని మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలో తలపెట్టిన ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని ఎస్సై మహేష్ కోరారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి ప్రదమ, ద్వీతీయ, తృతీయ బహుమతులు జాల్లా ఎస్పీ చేతుల మీదుగే బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి ముగ్గుల పోటీలలో మండలంలోని పలు గ్రామాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# ఓదెల మండల యువకులకు షూస్ అందజేసిన ఎస్ఐ రామకృష్ణ

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం తెలంగాణ దశాబ్ది ఉత్స వాల సందర్భంగా పెద్దపల్లిలో పోలీస్ శాఖ 2 కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి, జాయింట్ కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు ర్యాలీలో పాల్గొన్నారు. ఓదెల మండలంలోని అన్ని గ్రామాల యువకులకు 300 షూలు పోత్కపల్లి ఎస్ఐ రామకృష్ణ అందజేశారు. ఎమ్మెల్యే దాసరి, పెద్దపల్లి ఏసిపి ఎస్ఐ రామకృష్ణ ను అభినందించారు. యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, యువకులు ఎస్ఐ కి కృతజ్ఞతలు తెలిపారు.

# జీవన భృతికై ఆన్లైన్ సర్వీసులు తెరుపించాలి

*కోరుట్ల, ప్రభాతవార్త*



బీడీ కార్మికుల జీవన భృతిపై ఆన్‌లైన్ సర్వీసులు తెరుపించాలని సీపీఐ జాతీయ నేత, మాజీ ఎమె ్మల్యే కామ్రేడ్ చాడ వెంకట్‌రెడ్డి, ఏఐటీయూసీ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎఫ్ కలిగిన బీడీ కార్మికులకు జీవన భృతి 2016వెంటనే అందించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల సభలలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ 2014జూన్ 2న ఉన్న కటాఫ్ డేటు ఎత్తివేసి పీఎఫ్ ఉన్న బీడీ కార్మికులకు 2016లు జీవన్ భృతిని ఇస్తానని హామి ఇచ్చారన్నారు. అనంతరం కలెక్టర్ దరఖాస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల్ల మల్లేశం, సుతారి రాములు, ముక్రం, శాంత, విశ్వనాథం, సురేష్, భూమేశ్వర్, కిరణ్, శ్రీనివాస్, దేవాదాస్, వెంకన్న, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణానికి చెందిన శ్రీనివాస్‌రావు (సుప్రభాత్ హోటల్) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని వారి స్వగృహం జగిత్యాలలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. వెంట నాయకులు రామ్మోహన్‌రావు,కత్రోజ్ గిరి,వొంటి పులిరాము, ప్రశాంత్‌రావు, రమేష్‌రావు,దివాకర్‌రావు,రాకేష్, ఉన్నారు.

## పది రోజుల క్రితం వృద్ధుడు అదృశ్యం

### పోలీసులకు పిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



ఎండు మిరపకాయలు కొనుగోలు చేసి తీసుకువస్తానని వెళ్లిన వృద్ధుడు పది రోజులు గడిచిన తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామానికి చెందిన ఎడ్ల అంకిరెడ్డి (80) అనే వృద్ధుడు ఈనెల 3న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటికి రాగా గ్రామస్తులు ఎక్కడికి వెళ్తున్నారని వృద్ధుడిని అడుగగా ఎండు మిరప కాయలు తీసుకురావడానికి వెళ్తున్నానని చెప్పి నేటికి ఇంటికి రాక పోవడంతో ఆందోళన చెందుతున్నామని తెలిపారు.అంకిరెడ్డి కోసం బంధువులు, చుట్టూ ప్రక్కల గ్రామాలు,జగిత్యాల పట్టణంలో కుటుంబ సభ్యులు వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో వారం క్రితం పెగడపల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశామన్నారు.జగిత్యాల నుండి ధర్మపురి రూట్, పెగడపల్లి నుండి మల్యాల,గొల్లపల్లి మీదుగా జగిత్యాల వరకు, కరీంనగర్,తదితర బంధవుల ఇళ్లల్లో అంకిరెడ్డి కోసం వెతికామని తెలిపారు. వృద్ధుడి మానసిక స్థితి బాగాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన ఆచూకీ ఎవరికైనా తెలిసిన 9441785156, 7893395553 అనే నంబర్లకు తెలియజేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## మల్లేషం స్టడీ అకాడమీకి కంప్యూటర్ అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మల్లేషం ఐఎఎస్ ఐపిఎస్ అకాడమీ స్టడీ హాల్‌లో సోమవారం కంప్యూటర్ బహుమతి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.పట్టణంలోని మల్లేషం ఐఎఎస్,ఐపిఎస్ అకాడమీ స్టడీ హాల్‌లో కేవలం రూ.1600/-లతో ఒక సంవత్సరం స్టడీ హాల్ లైబ్రరీ మెంబర్‌షిప్ తీసుకొని క్రమం తప్పకుండా వచ్చి అన్ని నేర్చుకున్న వారికి ప్రతివారం కంప్యూటర్ బహుమతి ఇవ్వడం జరుగుతున్నది.దీని ముఖ్య ఉద్దేశ్యం,ఖాళీ సమయంలో పిల్లలు అనవసరంగా తిరుగకుండా ఏదో ఒకటి నేర్చుకునేలా చేయడం,ఇందులో 30 రకాల కోర్సులు నేర్పుతారు.ఈ కార్యక్రమంలో మల్లేషం ఐఎఎస్,ఐపిఎస్,అకాడమీ డైరెక్టర్ ఆది రమ,బిడిఏ సునిత,శారధ బిడియం,సుమన్ ఇంచార్జీ ఫెసిలిటీ,వినయ్,జయసింహ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేద హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణ 3వ వార్డులో శ్రీవేద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు అజయ్,కౌన్సిలర్లు క్యాదాసు నవీన్,కుసరి అనిల్,బొడ్ల జగదీష్,నాయకులు వల్లెపు మొగిలి,కత్రోజ్ గిరి,రంగు మహేష్,వంశిబాబు,రాజ్‌కుమార్,రాజేశ్వర్‌రెడ్డి,ఐఎంఏ సెక్రటరీ అజయ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ చర్చకు మేము కూడా వస్తాం

### మంత్రి కొప్పుల ఈశ్వర్-ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిల బహిరంగ చర్చకు సిద్ధం ప్రజలను ఎవరు తప్పుద్రోవ పట్టిస్తున్నారో తేల్చాల్సిన సమయం, సందర్బం ఆసన్నమైంది. తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్-పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిల మధ్య జరుగనున్న బహిరంగ చర్చకు మేము కూడా సిద్దమే అని తెలంగాణ జనసమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ప్రకటించారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా ప్రింట్, ఎలక్ట్రానిక్,సోషల్ మీడియాలలో కొనసా గుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ సవాల్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిల ప్రతి సవాల్‌ను మేము కూడా స్వచ్ఛం దంగా స్వీకరిస్తున్నామని ఆయన తెలిపారు. వీరిద్దరిలో ప్రజలను ఎవరు తప్పుద్రోవ పట్టిస్తున్నారో, ఎవరు మభ్య పెడుతున్నారో తేల్చాల్సిన బాధ్యత కూడా మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలపై ఉందన్నారు.ఈ విష యంలో వాస్తవాలను నిగ్గు తేల్చా ల్సిన సమయం,సందర్బం కూడా ఆసన్న మైందని చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రిగా, జగిత్యాల జిల్లా మంత్రిగా, ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యేగా బాధ్యతలు వహిస్తున్న కొప్పుల ఈశ్వర్ వెంటనే ధర్మపురి నియోజక వర్గ కేంద్రంలో గానీ,జిల్లా కేంద్రంలో గానీ వేదిక ఏర్పాటు చేసి అందరినీ ఆహ్వానించి,వీరిద్దరి మధ్య జరిగిన ఆరోపణలపై బహిరంగ చర్చ నిర్వ హించాలని చుక్క గంగారెడ్డి కోరారు.వేదిక ఏర్పాటు చేయా ల్సిన బాధ్యత సవాల్ విసిరిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌దేనని ఆయన సూచించారు అవకాశం ఇస్తే అన్ని విషయాలపై బహి రంగంగా చర్చించ డానికి తెలంగాణ జన సమితి సిద్దంగా ఉందని చుక్క గంగారెడ్డి స్పష్టం చేశారు.

# పిఎఫ్ ఉన్నా బిడి కార్మికులకు జీవనభృతి ఇవ్వాలి

### బిడి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి కలెక్టరేట్ ఎదుట తెలంగాణ బిడి వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

రాష్ట్రంలో బిడి పరిశ్రమ సంక్షోభంలో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జీవనభృతిలో పిఎఫ్ నిబంధన లేకుండా అందరికి జీవనభృతి అందించాలని ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యాక్షులు సామల మల్లేషం డిమాండ్ చేశారు.సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో బిడి కార్మికుల సమస్యలపై స్థానిక రామాలయం నుంచి ర్యాలీగా వెల్లిన బిడి కార్మికులు కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు.తమ డిమాండ్లను అమలు చేయాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి,ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యాక్షులు సామల మల్లేషంలు మద్దతు తెలిపారు.అనంతరం చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం



దేశంలోని లక్షలాది మంది బిడి కార్మికుల పొట్ట కొట్టే పనులను చేపట్టిందన్నారు.కుటీర పరిశ్రమగా వర్థిల్లుతున్న బిడి పరిశ్రమపై 28 శాతం జిఎస్టీని విధించి బిడి పరిశ్రమ ఖాయిల పడేలా చేసింద న్నారు.తక్షణమే కేంద్రం కుటీర పరిశ్రమగా బిడి పరిశ్రమ గుర్తించి జిఎస్టీని ఎత్తివేయాలని కోరారు. అలాగే జగిత్యాల జిల్లాలో బిడి కార్మికులు అత్య ధికంగా ఉన్నారని వీరి సంక్షేమానికి ఈఎస్ఈ ఆసుపత్రిని నిర్మించాలని చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా ముక్రం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 2014 కటాఫ్‌ను ఎత్తివేసి పిఎఫ్ ఉన్నా బిడి కార్మికులకు జీవనభృతి ఇస్తామని హామీ ఇచ్చారు.ఏడేండ్లు గడుస్తున్నా హామీ నెరవేరలేదన్నారు.గృహలక్ష్మి పథకం కింద స్వంత జాగా కలిగిన బిడి కార్మికులందరికీ మూడు లక్షల ఆర్థిక సహాయాన్ని రూ.5 లక్షలకు పెంచాలని ముక్రం కోరారు.కేంద్ర పిఎఫ్ సంస్థ నుంచి రాజీనామా చేసిన బిడి కార్మికులకు ఆరు వేల రూపాయల కనీస పెన్షన్ ఇవ్వాలన్నారు. సత్వరమే బిడి కార్మికుల సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్క రించాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ముక్రం కోరారు.ఈ కార్యక్రమంలో బిడి వర్కర్స్ రాష్ట్ర నాయకులు సూతారి రాములు, కొక్కుల శాంత, ఇరుగురాల భుమేశ్వర్, కిరణ్, అథిక్, ధర్మయ్య,రాజలింగు,అక్రమ్,శ్రీను,అందె



రామయ్య, మహేష్,బిడి టేకేదారుల సంఘం నాయకులు వెంకన్న,వెన్న సురేష్,చెన్న విశ్వనా థంతో పాటు వందలాదిగా బిడి కార్మికులు పాల్గొన్నారు.

## నవదుర్గ అమ్మవారి ఆలయంలో ఘనంగా పారాయణం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాలలోని గోవింద్‌పల్లి మోతె శివారు ప్రాంతం నవదుర్గా నగర్‌లో నిర్మించబడిన నవదుర్గ అమ్మవారి స్వస్థానంలో స్థాపింపబడిన నవదుర్గా పీఠం వద్ద ఆరు రోజుల పాటుజరుప తలపెట్టిన అఖండ శ్రీ లలితా సహస్రనామ పారాయణం సోమవారం నాలుగో రోజుకు చేరింది.వందలాది మంది భక్తులు షిఫ్టుల వారీగా పీఠం వద్దకు చేరుకొని సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం చేస్తున్నారు.ఈ సామూహిక లలితా సహస్ర పారాయణం ప్రభావం వల్ల అతి త్వరలోనే ఆలయం పూర్తవుతుందని,నిర్వాహకులు తెలిపారు.ఆ ప్రాంతం అంతా ఆధ్యాత్మిక శోభతో విర జల్లుతుంది అనడంలో అతిశయోక్తి లేదు.ఈనాటి కార్యక్రమంలో ఆలయ కార్యకర్తలు నిర్వాహకులు మాతలు,భక్తులు పాల్గొన్నారు.



## బిసి కులాలన్నింటికి లక్ష మంజూరు వర్తింపజేయాలి

### బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణగౌడ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం బిసి చేతివృత్తుల వారికి 100 శాతం మాఫీతో లక్ష రూపాయల మంజూరు చేయడాన్ని స్వాగతిస్తున్నామని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణగౌడ్ అన్నారు.కానీ జాతీయ స్థాయిలో అగ్రవర్ణాల పేదలకి రిజర్వేషన్ కల్పించినట్లుగా,బిసిల్లో కులాల్లోని బీదలను గుర్తించి లబ్దిదారులందరికీ కూడా లక్ష రూపాయలు పథకం మంజూరు చేయడానికి ప్రకటన చేయాలని అన్నారు.చేతివృత్తుల పథకం ధరఖాస్తు గడువు తేదిని పొడగించి,14 కులాలకే కాకుండా మిగితా బిసి కులాలకు కూడా ఈ పథకం వర్తింపజేయాలని అన్నారు.అలాగే బిసి బంధు పథకం అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్,సంయుక్త కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఈతకు వెళ్లిన యువకుడు గల్లంతు

### కొనసాగుతున్న సహాయక చర్యలు

### సహాయక చర్యలు చేపట్టిన గ్రామస్తులు, పోలీసులు

చిట్యాల రూరల్, జూన్ 12 ప్రభాతవార్త





ఈతకు వెళ్లిన యువకుడు గల్లంతైన ఘటన చిట్యాల మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఉరుమడ్ల గ్రామానికి జనపల లింగయ్య నీలమ్మల చిన్న కుమారుడు జనపాల మహేష్ ఇటీవల ఇంటర్మీడియెట్ పూర్తి చేశాడు. సోమవారం మద్యాహ్నం తన స్నేహితులతో కలిసి గ్రామ శివారులోని చిన్నకాపర్తి రోడ్డులో గల చాకలిబావిలో ఈత నేర్చుకునేందుకు వెళ్లాడు. స్నేహితులతో కలిసి ఈత నేర్చుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు మహేష్(18) నీటిలోకి మునిగి పైకి రాలేదు. ఎంతసేపైనా పైకి రాకపోవడంతో వెంట ఉన్న స్నేహితులు కుటుంబ సభ్యులకు సమా చార మిచ్చారు. కుటుంబ సభ్యులతో పాటు వెంటనే అక్కడకు చేరు కున్న పోలీసులు గ్రామస్తులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. బావి లోతుగా ఉండడంతో మోటార్ల సహాయంతో బావిలోని నీటిని బయటకు పంపేందుకు రాత్రి వరకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# వేసవి శిబిరం.... నైపుణ్యం పదిలం

### గ్లిక్ సహకారంతో విజయవంతంగా నిర్వహణ

### హాజరైన 30 మంది విద్యార్థులు

### ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



చిట్యాల రూరల్, జూన్ 12 ప్రభాతవార్త

వేసవి కాలంలో పిల్లలు ఇంట్లో ఖాళీగా ఉండి టివిలు, సెల్‌ఫోన్లకు అతుక్కుపోతుంటారు. బయటికెళ్లి ఏమైనా నేర్చుకోవాలంటే అందరికీ సాధ్యపడదు. ఈ నేపధ్యంలో ఆసక్తి కలిగిన విద్యార్థులకు వివిధ అంశాల్లో ఉచిత శిక్షణ ఇచ్చిన గుండ్రాంపల్లి గ్రంధాలయం, సమాచార కేంద్రంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం. చిట్యాల మండలం లోని గుండ్రాంపల్లి గ్రామంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా గ్రంధాలయం ఏర్పాటు చేశారు. గ్రంధాలయం ద్వారా విద్యార్థులకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత వేసవిలో చిత్రలేఖనం, చదరంగం, క్యారమ్ బోర్డు తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చారు. ఈ ఏడాది ఈ శిబిరానికి సుమారు 30 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించేలా శిక్షణ ఇచ్చారు. గ్రామానికి చెందిన బొడిగె స్ఫూర్తి ఈ శిబిరంలో చిన్నారులకు చిత్రలేఖనంలో, గోపగోని శ్రీనివాస్ చదరంగంలో శిక్షణ ఇచ్చారు. గ్రంథాలయం అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ నిత్యం పర్యవేక్షించారు. గ్రామంలోని పిల్లలు వీటిని సద్వినియోగం చేసుకున్నారు.

**15 రోజుల పాటు శిక్షణ...**

ప్రత్యేక తరగతుల ద్వారా వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణను రోజూ ఉదయం 9 నుండి మద్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించారు. 15 రోజుల పాటు కొనసాగిన ఈ శిక్షణకు సుమారు 30 మంది పిల్లలు హాజరయ్యారు. ఒక్కో అంశాన్ని ఎంచుకుని విద్యార్థులు ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నారు.

**సృజనాత్మకతను వెలికితీసేందుకే శిబిరాలు ఏర్పాటు: అనుముల శ్రీనివాస్, గ్రంధాలయ అధ్యక్షుడు**



ప్రస్తుత రోజుల్లో పిల్లలు చరవాణులకు అలవాటుపడ్డారు. వాటితో కలిగే దుష్పలితాల నుండి దూరం చేయాలని, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో వేసవి ఉచిత శిబిరాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకున్నారు. చిన్నారుల్లో వస్తున్న మార్పును చూసి తల్లిదండ్రులు ఆనందపడుతున్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఆదివారంతో పాటు సెలవు దినాల్లో కూడా నిర్వహించనున్నాం.

**ఉన్నత స్థాయిలో రాణించాలనుంది: జవాజి మోక్షజ్ఞ, గుండ్రాంపల్లి**



చదరంగం, చిత్రలేఖనం అంటే నాకు చాలా ఇష్టం. ఇప్పటి వరకు నేను ఆడిన చదరంగం ఆటకు, ఇక్కడ నేర్చుకుంటున్న ఆటకు చాలా వ్యత్యాసం ఉన్నది. చదరంగంలో బాగా ఆడాలని, బొమ్మలు బాగా వేయాలని మా తల్లిదండ్రులు గ్రంధాలయంలోని వేసవి శిబిరంలో చేర్పి ంచారు. ఈ శిబిరంలో చదరంగం, చిత్రలేఖనంపై శిక్షకులు మెళకువలు నేర్పడంతో నేను ఈ రెండు అంశాల్లో పట్టు సాధించాను. ఉన్నత స్థాయిలో రాణించాలని ఉంది.

## దేవరకొండలో 2కె రన్

దేవరకొండ,12జూన్,ప్రభాతవార్త:



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు దేవరకొండ పట్టణంలో పోలీస్‌శాఖ, స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2కె రన్‌ను సోమవారం ఉదయం ఎమ్మెల్యే రవీంద్రకుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాధించి 9సంవత్సరాలు పూర్తై పదవ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా ఈ 2కె రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ 9సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు చేరవేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరామ్, డిఎస్పీ నాగేశ్వర్‌రావు, జడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్య క్షుడు ఎన్‌విటి, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, ముత్యాల సర్వయ్య, సిఐ శంకర్‌గౌడ్, ఉమా మహేష్, పొన్న బోయిన సైదులు, వేముల రాజు, చిత్రం ప్రదీప్, బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు, తదితరులు పాల్గొన్నారు.


## చెస్‌తో ఏకాగ్రత పెరుగుతుంది

సూర్యాపేట టౌన్, జూన్ 12 ప్రభాతవార్త

విద్యార్థులు క్రమం తప్పకుండా సాధన చేస్తే మేధాశక్తి పెంపొందడంతో పాటు ఏకాగ్రత పెరుగు తుందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ సౌజన్యంతో జిల్లా కేంద్రంలోని టిటిడిపి కళ్యాణ మండపంలో గత రెండు రోజులుగా జరుగుతున్న తెలంగాణ స్టేట్ సీనియర్ ఉమెన్ చాంపియన్‌షిప్ 2023 పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిన్నప్పటి నుండే చెస్ క్రీడను అలవాటు చేసుకోవడం వలన క్రమశిక్షణ, ఏకాగ్రత అలవడుతుందన్నారు. ఏ ఆటలోనైనా పోరాట స్ఫూర్తిని ప్రదర్శించడం ముఖ్యమన్నారు. జిల్లా చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్. సతీష్‌కుమార్ మాట్లాడుతూ బి. కీర్తిక, నటూరా బేతి, గాదె శరణ్య, శశిహాసిని చింతల., దివ్య దర్శిలు గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరిగే నేషనల్ టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం ఈ పోటీల విజేతలకు మెడల్స్‌ను బహుకరించారు.

## పేద విద్యార్థికి మంత్రి జగదీష్‌రెడ్డి ఆపన్న హస్తం

సూర్యాపేట టౌన్, జూన్ 12 ప్రభాతవార్త



పేద విద్యార్థికి మంత్రి జగదీష్‌రెడ్డి అండగా నిలిచారు. లండన్‌లో ప్రభుత్వం ఉద్యోగం సంపాదించి అక్కడికి వెళ్లడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని వెంటనే స్పందించి ఆర్థిక సహాయం చేశారు. వివరాల ప్రకారం సూర్యాపేట పట్టణ ం ఇందిరమ్మ కాలనీకి చెందిన షేక్ నజీర్ తండ్రి చిన్నప్పుడే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నజీర్ తల్లి ఇళ్లల్లో పనిచేసూ ఇద్దరు కొడుకులు, కూతురిని చదివించుకుంటుంది. తల్లికి చేదోడు వాదోడుగా ఉంటూ బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన పెద్ద కొడుకు నజీర్ ఇటీవల లండన్‌లో ఐసియు స్పెషలిస్టు గ్రేడ్-5 మేల్ నర్సుగా ఉద్యోగం సాధించాడు. ఉద్యోగం సాధించడం సంతోషమే అయినా నజీర్‌కు లండన్‌కు వెళ్లే స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసి విన్నవించారు. నజీర్ ఉద్యోగ వివరాలను, కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకుని మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా వెయ్యి ఫౌండ్‌లను(రూ.1,02,000)లను అందజేశారు. లండన్ పోలేనని నిస్పృహలో ఉన్న తనకు వెళ్లేందుకు రవాణా ఖర్చులతో పాటు అక్కడ ఉండేందుకు నెల రోజుల పాటు సరిపడా ఆర్థిక సహాయం చేసిన మంత్రి జగదీష్‌రెడ్డికి నజీర్ కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధిని చూసే బిఆర్ఎస్‌లో చేరికలు

### ....ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,12జూన్,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి దేవరకొండ నియోజకవర్గంలో ప్రతిపక్షాలనుండి బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన 40మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల సంక్షేమంకోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, వింజమూరి రవి, పులి రాజు, కొండల్ నాయక్, గోవర్ధన్‌రెడ్డి ,జోగయ్య, బొడ్డుపెల్లి కృష్ణ, శిమర్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




# అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపం

## మృతోట మధ్యలో ట్రాన్స్‌ఫార్మర్
## ట్రాన్స్‌ఫార్మర్‌కు తాళం వేసిన రైతు
## ఒకరిపై ఒకరు ఫిర్యాదులు



*శాలిగౌరారం 12 ప్రభాతవార్త*

అధికారుల నిర్లక్ష్యం, రైతు సమస్య కారణంగా ఏడుగురు రైతుల పాలిట శాపంగా మారింది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని బైరవునిబండ గ్రామంలో 26 సంవత్సరాల క్రితం రాచకొండ మాణిక్యమ్మ అనే రైతు భూమిలో ఎస్ఎస్-7 నంబర్ గల 100 కె.వి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో ప్రస్తుతం ఏడుగురు రైతులకు సంబంధించి 15 విద్యుత్ మోటర్లు ఉన్నాయి. ఆయా మోటర్ల ద్వారా రైతులు వరి, నిమ్మ, పత్తి పంటలను సాగు చేస్తున్నారు. ఇదే ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో రాచకొండ మాణిక్యమ్మ అనే రైతుకు సంబంధించిన విద్యుత్ మోటారు కూడా ఉంది. రైతు మాణిక్యమ్మ నిమ్మతోట సాగు చేసింది. రెండు సంవత్సరాలుగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడం వల్ల నిమ్మతోటలోని చెట్లు దగ్ధమయ్యాయి. దీంతో నిమ్మతోట మధ్యలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మరో చోటుకు మార్చాలని కోరుతూ అధికారులకు రైతులతో కలిసి విన్నవించారు. ట్రాన్స్‌ఫార్మర్ మార్చినట్లయితే దానికయ్యే ఖర్చులను విద్యుత్ శాఖకు చెల్లించాలని అధికారులు చెప్పడంతో మిగిలిన రైతులు తమకు సంబంధం లేదని తప్పుకున్నారు. దీంతో రైతు మాణిక్యమ్మ కుటుంబీకులు 25 రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ ఏబి స్విచ్‌కు తాళం వేసి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో మిగిలిన రైతులు విద్యుత్ ఏఈ దృష్టికి సమస్యను తీసుకుపోయారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు వేసిన తాళాన్ని తొలగించాలని రైతు కుటుంబీకులకు ఏఈ సూచించారు. అయినప్పటికి వారు తాళాన్ని తొలగించకపోవడంతో సంబంధిత రైతుపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు తాళం వేయడంతో పశువులకు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నాయి. వానకాలం సీజన్ ప్రారంభం కావడంతో నారు మడులు సిద్ధం చేసుకునేందుకు వీలు లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు.



పంట నష్టాన్ని తట్టుకోలేక ట్రాన్స్‌ఫార్మర్‌కు తాళం వేశాం : రాచకొండ మాణిక్యమ్మ, రైతు, బైరవునిబండనిమ్మతోట కలిగిన మా సొంత భూమి మధ్యలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. షార్ట్ సర్క్యూట్ జరుగుతుండడం వల్ల తోటలోని నిమ్మ చెట్లు దగ్ధమవుతున్నాయి. పంట నష్టాన్ని తట్టుకోలేక ట్రాన్స్‌ఫార్మర్‌కు తాళం వేశాం.పోలీసులకు ఫిర్యాదు చేశాం : శ్రీధర్, ఎస్‌పిడిసిఎల్ ఏఈ, శాలిగౌరారంట్రాన్స్‌ఫార్మర్‌కు తాళం వేసి విద్యుత్ సరఫరాను అడ్డుకోవడం సరైనది కాదు. తాళం తొలగించాలని సూచించిన రైతు పట్టించుకోకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాం. ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలంటే అందుకు సంబంధించిన చార్జీలు విద్యుత్‌శాఖకు చెల్లించాల్సిందే.

# అభివృద్ధిపథంలో తుంగతుర్తి నియోజకవర్గం

## 2కె రన్ ప్రారంభించి పరుగు పందెంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాదరి

*తుంగతుర్తి 12 ప్రభాతవార్త*





తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందెందుకు తన వంతు కృషి చేస్తున్నానని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తుంగతుర్తి పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో 2కె రన్‌ని జెండా ఊపి బెలూన్‌లను గాలిలో వదిలి ప్రారంభించారు. అనంతరం యువత, నాయకులు, అధికారులతో కలిసి 2కె రన్‌లో పాల్గొని యువతలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పోలీసుల పాత్ర చాలా గొప్పదని దేశంలో ఎక్కడ లేని విధంగా పోలీసులకు సౌకర్యాలు కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో సంపూర్ణ అభివృద్ధి సాధిస్తూ దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. నాడు పరిపాలించిన నాయకుల పాలనలో ఈ నియోజకవర్గం ఏలాంటి అభివృద్ధికి నోచుకోకుండా కక్షలు కార్పన్యాలతో, హత్యలతో ఉద్రిక్తంగా ఉండేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పది సంవత్సరాలుగా ఏలాంటి కక్షలు రాజకీయ హత్యలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఈ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తాను ఎమ్మెల్యే కాకముందు ఈ నియోజకవర్గంలో ఎన్ని ఘర్షణలు, ఎన్ని హత్య రాజకీయాలు ఎన్ని పోలీస్ కేసులు నమోదయ్యాయో ప్రతి ఒక్కరికి తెలుసని నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ఏలాంటి రాజకీయ కక్షలకు తావు లేకుండా రాజకీయాలకతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోతున్నామని తెలిపారు. ఇప్పటికే సాగు తాగు నీరు విషయంలో అభివృద్ధి సాధించామని అన్నారు. యువత పోలీసులను ఆదర్శంగా తీసుకోని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తుంగతుర్తి సర్కిల్ పోలీస్ శాఖ వారికి పాల్గొన్న యువతకు, నాయకులకు, అధికారులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగభూషణం, పిడి కిరణ్‌కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడిఓ భీమ్‌సింగ్‌నాయక్, తుంగతుర్తి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నాగార్జునగౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, గుండగాని రాములుగౌడ్, తాటికొండ సీతయ్య, ఎస్ఐలు డానియల్‌కుమార్, శివకుమార్, వెంకన్న, ఉదయ్, కిరణ్, సతీష్, అంజిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు పులుసు యాదగిరిగౌడ్, కటకం వెంకటేశ్వర్లు, చెరుకు పరమేష్, గోపగాని రమేష్‌గౌడ్‌లతో పాటు వివిధ మండలాల జడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసులు, యువకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు మహిళా సంక్షేమ దినోత్సవం

*కట్టంగూర్, జూన్ 12 ప్రభాతవార్త*

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక ఎంఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 9గంటలకు తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు కట్టంగూర్ ఎంపిడిఓ పోరెండ్ల సునీత, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యలతోపాటు ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు,మహిళలు పెద్దఎత్తున హాజరుకావాలి ందిగా కోరారు. సమావేశం అనంతరం మండలానికి సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ

*కట్టంగూర్, జూన్ 12 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తోందని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్‌లు పేర్కొన్నారు.సోమవారం మండలకేంద్రంలోని ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థిని,విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్‌ను అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా తయారు చేసిందని, ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్యాబోధనతోపాటు, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలు వంటి ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపట్టిందన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు సూచించారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, ప్రధానోపాధ్యాయురాలు రంగరాజు జ్యోతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శ్రీనివాస్,లోహిత్, చంద్రయ్య, రాజేందర్, పద్మ, పద్మావతి, సునీత,బి.నీరజ,వార్డుసభ్యులు రెడ్డిపల్లి మనోహర్, నాయకులు ఐతగోని సైదులు,పోతరాజు నాగేష్ పాల్గొన్నారు.

## పురుగుల మందు పిచికారితో చెరువులోని 5 టన్నుల చేపలు మృతి

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*



పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్‌లోని నరసప్ప చెరువులో పురుగుల మందు పిచికారితో ఐదు టన్నుల చాపలు సుమారు రూ. 25లక్షలు విలువ గల మృతిచెందాయి. నరసప్ప చెరువు పక్కన అదే గ్రామానికి చెందిన కొండమడుగు రామచంద్రం అనే వ్యక్తి చాపల చెరువు నూతనంగ ఏర్పాటు చేయగా అందులో పెరిగిన గుర్రపు డెక్కకు కోసం డ్రోన్ సహాయంతో పురుగుల మందు పిచికారి చేయగా ఆ పురుగుల మందు పూర్తిగా నరసప్ప చెరువులో గాలి ద్వారా వ్యాపించడంతో నీటిలో కలిసి చాపలు మృతిచెందాయి. సదరు వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకుని నష్టపరిహారం చెల్లించాలని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## విద్యా వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

*నాగారం 12 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో అతి తక్కువ వేతనంతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ విద్యా వాలంటీర్లను రెన్యువల్ చేసి విధుల్లోకి తీసుకోవాలని విదాన వాలంటీర్ల మండల అధ్యక్షులు మల్లెపాక యాకయ్య అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటీర్లుగా కొనసాగుతున్నాము. కాని కరోనా మహమ్మారి రీత్యా ప్రభుత్వం మమ్మల్ని మార్చి 2020వ సంవత్సరంలో విధుల నుండి తొలగించడం జరిగింది. దీంతో రాష్ట్రస్థాయిలో పనిచేస్తున్న దాదాపు 12000 వేల మంది విద్యా వాలంటీర్లకు ఏలాంటి ఉపాధి లేక విద్యా వాలంటీర్ల కుటుంబాలు రోడ్డునపడ్డాయి. ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నమోదవుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల స్థానంలో రెగ్యులర్ ఉపాధ్యాయులు వచ్చేంత వరకు ఈ యొక్క విద్యా సంవత్సరానికి(2 023-2 024) ప్రారంభానికి ముందే మమ్మల్ని రెన్యువల్ చేసి విధుల్లోకి తీసుకోని మాకు ఉపాధి కల్పించి మా విద్యా వాలంటీర్ కుటుంబాలను ఆదుకోని తగిన న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో విద్యా వాలంటీర్లు వసంత, మల్లీశ్వరి, బుచ్చిమల్లు, రావుల అవిలయ్య, బయ్యా లింగన్న, గంగాధర్, వినోద్, లక్ష్మణ్‌నాయక్, వీరేష్ పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర అవతరణ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ రన్



**కోదాడ రూరల్, జూన్ 12 ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర అవతరణ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ 2కె రన్‌ను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా నుండి ఖమ్మం క్రాస్‌రోడ్డు వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం కోదాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కె రన్‌ను ప్రారంభించి, రన్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ రన్ ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం ఉంటుందని, ఈనాడు యువత మన సంప్రదాయాలు, సంస్కృతిని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు మార్గాల్లో పయనించకుండా మంచి మార్గాల్లో నడిచి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఆరోగ్య రక్షణ కోసం అనేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఫ్యాషన్ పేరుతో ఆరోగ్యానికి కీడు చేసుకుంటున్నామని, ప్రతి విషయాన్ని అవగతం చేసుకుని మార్గదర్శకులుగా నిలవాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలు, ఆకాంక్షలను నెరవేర్చే విధంగా ప్రతి యువత ముందడుగు వేయాల్సిన అవసరం ఉందని, చదువు భవిష్యత్‌కు, సమాజహితం కోసం ఉపయోగపడే విధంగా ఉండాలే కానీ ఉద్యోగాల కోసమే కాకూడదన్నారు. పొంచి ఉన్న ప్రమాదాలను గుర్తించి మంచి మార్గాలను ఎంచుకోవాలన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. గ్రామీణ క్రీడలు, క్రీడాకారులను గత ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. ఎంతో ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించకపోవడంతో క్రీడల పట్ల ఆసక్తి తగ్గిపోయిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం కెసిఆర్ క్రీడలతో పాటు క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. క్రీడాకారుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, డిఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిపి కవితరెడ్డి, సిఐలు ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, ఎస్ఐలు, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ కౌన్సిలర్లు, పురప్రముఖులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఉట్టిపడుతున్న ఆధ్యాత్మిక శోభ



**కోదాడ రూరల్, జూన్ 12 ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సొంత రాష్ట్రంలో నిత్య కళ్యాణం పచ్చని తోరణాలతో తెలంగాణ ప్రాంతమంతా విరాజిల్లుతుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని అల్వాలపురం గ్రామంలో శ్రీ బాలఅభయాంజనేయస్వామి, పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి, సుబ్రహ్మణ్యస్వామిల దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. గ్రామ దేవతలు గ్రామ సంరక్షకులన్నారు. ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణంపై ప్రజలందరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని అంటారన్నారు. అందులో భాగంగానే ఆడపడుచులను సైత ం పిలుస్తారని, గ్రామంలోని వారంతా కలిసి ఐకమత్యంగా ఉండాలని, ఊరి బాగు కోసం ప్రతి ఒక్కరు ఆలోచించాలనేది దీని వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందన్నారు. సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ విశేష కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం, పునర్నిర్మాణం కోసం టిఆర్ఎస్ సర్కారు కృషి చేస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తరువాతనే ఆలయాలకు పూర్వవైభవం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింత కవితరెడ్డి, సర్పంచ్ శోభారాణి, బిఆర్ఎస్ నాయకులు తుమ్మలపల్లి భాస్కర్, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, జగ్గయ్య, శ్రీకాంత్, రంగనాయుడు, పాపారావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు

## షార్ట్‌సర్క్యూట్‌తో గాలి మిషన్ దగ్ధం

**మునగాల, జూన్ 12 ప్రభాతవార్త**



మండల పరిధిలోని రేపాల గ్రామానికి చెందిన సోమపంగు నాగరాజుకు చెందిన గాలి మిషన్ షాపు సోమవారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. ఉదయం వీచిన గాలితో షార్ట్‌సర్క్యూట్ కావడంతో షాపు దగ్గర ఎవరూని లేని సమయంలో మంటలు అంటుకోవడంతో గుడిసె పూర్తిగా కాలిపోయింది. దీంతో స్థానికులు మంటలను ఆర్పేయడంతో పక్కనే ఉన్న వరి గడ్డివాములకు మంటలు అనుకోకుండా కాపాడలిగారు. ప్రమాదంలో గాలి మిషన్, వెల్ ్డింగ్ మిషన్ ఇతర సామాగ్రి కాలిపోయాయి. దీంతో సుమారు రూ. 50 వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు నాగరాజు తెలిపారు. జీవనాధారంగా ఉన్న గాలి మిషన్ కాలిపోవడంతో ఉపాధి కోల్పోయిన నాగరాజును ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మందకృషణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

**మునగాల, జూన్ 12 ప్రభాతవార్త**
మండల పరిధిలోని రేపాల గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విహెచ్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాట్లాడుతూ వికలాంగుల హక్కుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ కృషి ఫలితంగానే ముఖ్యమంత్రి కెసిఆర్ మంచిర్యాల సభలో వికలాంగుల పెన్షన్‌ను రూ. 3016 నుండి రూ. 4016లకు పెంచారన్నారు. గత ఎన్నికలకు ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలన్నింటిని కేంద్ర, ఈ కార్యక్రమంలో తాండ్ర అప్పయ్యశాస్త్రి, ఎర్ర వెంకటేశ్వర్లు, ధైర్య వెంకన్న, రావు లింగారెడ్డి, తుమ్మ సత్యమ్మ, చిర్ర లింగమ్మ, మోత్కూరు సావిత్రమ్మ, పొనుగోటి రమణ పాల్గొన్నారు.

## ప్రతి పేదవారికి కష్టాల్లో అండగా ఉంటా: అంజియాదవ్

**అనంతగిరి, జూన్ 12 ప్రభాతవార్త**
ప్రతి పేదవారికి కష్టాల్లో నేనుంటా అంటూ ముందుకు వచ్చి వారిని ఆదరించి వారికి అండగా ఉంటానని డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ట్రాక్టర్ ప్రమాదంలో నడుము విరిగి మంచానికే పరిమితం అయిన సూరేపల్లి కిరణ్‌కు రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే విధంగా గత కొద్ది రోజులుగా చెయ్యి విరిగి బాధపడుతున్న సూరేపల్లి రవికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ స ందర్భ ంగా అంజియాదవ్ మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొక్కాడని రెండు పేద కుటుంబాలు కుటుంబ పెద్ద అనారోగ్యం బారిన పడితే ఆ కుటుంబం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. నియోజకవర్గంలో ఎంతో మంది పేదవారికి అండగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి సుందర్‌రావు, కొండ్రు బాబు, చిన్నం ఇర్మియ, నకిరికంటి సత్యానందం, కొత్తపల్లి శ్రీను, రాజశేఖర్ నాయుడు, కత్తిమాల వెంకన్న, బండి గోపి, గుంజ నవీన్, చిన్నం బాబు తదితరులు పాల్గొనా న్నరు.

## విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ

**నడిగూడెం, జూన్ 12 ప్రభాతవార్త**
పాఠశాలలు పునఃప్రారంభం నాటికి పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సోమవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు. తరగతులను ప్రారంభించారు. మిగిలిపోయిన పుస్తకాలు కూడా రాని పుస ్తకాలు కూడా ఈ నెలాఖరు నాటికి అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, సిఆర్‌పిలు బంధారపు గోవర్ధన్, రామారావు, గురుస ్వామి, నాగరాజు, రాజశేఖర్, అంజన్‌గౌడ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## పది సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

**జిల్లాలో ఐదు పరీక్షా కేంద్రాలు**

**హాజరు కానున్న 1354 మంది విద్యార్థులు**

**ప్రభాతవార్త, సూర్యాపేట**
పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తిగావించారు. ఈ నెల 14 నుండి 22 వరకు పరీక్షలు జరగనున్నాయి. 14వ తేదీన తెలుగు పేపర్‌తో పరీక్షలు ప్రారంభమై 20న సాంఘిక శాస్త్రం పేపర్‌తో ముగియనున్నాయి. 21, 22 తేదీలలో వృత్తి విద్యా కోర్సుల పరీక్షలు జరగనున్నాయి. సూర్యాపేట జిల్లాలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో 1354 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరగనున్నాయి. సామాన్య శాస్త్రం పరీక్ష మా త్రం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:50 గంటల వరకు జరుగుతుంది. భౌతిక, జీవశాస్త్రం పరీక్ష ఒకే రోజు జరుగుతాయి. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించారు. వారికి శిక్షణ కూడా ఇచ్చారు. పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని శిక్షణలో సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇన్విజిలేటర్ల నియామకం కూడా పూర్తి అయింది. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగు నీరు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించనున్నారు. 9:30 గంటల వరకు పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను అనుమతిస్తారు. ఆ తరువాత అనుమతించరని అధికారులు పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడదు. గత ఏప్రిల్‌లో నిర్వహించిన వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులు మే నెలలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించారు. హాల్ టిక్కెట్స్ కూడా వచ్చాయి. ఎస్ఎస్‌సి బోర్డు వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు అందుబాటులో ఉంచారు. వెబ్‌సైట్ నుండి కూడా విద్యార్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. గత విద్యా సంవత్సరం జిల్లాలో 89.93 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫెయిలైన విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించి అడ్వ ్యాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యారు. సూర్యాపేటలో రెండు, హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తిలో ఒక్కొక్క పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఫెయిలైన విద్యార్థులు గత నెల రోజుల నుండి ఫెయిలైన సబ్జెక్టులు రాసేందుకు సిద్ధమవుతున్నారు. విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా ఉండేందుకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా సోమవారం వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభించారు. జిల్లాలోని 23 మండలాల్లో ప్రభుత్వ, కెజిబివి, మోడల్ స్కూల్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. తరగతులు ప్రారంభించనున్నందున పాఠశాలల పునఃప్రారంభం రోజునే పుస్తకాల పంపిణీ చేపట్టారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ కూడా అందజేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాలల్లో యోగా నిర్వహించేలా పీరియడ్స్‌ను కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ నుండి ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. యోగాకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో పాఠశాలల్లో కూడా అమలు చేయనున్నారు. ఈ నెలాఖరు నాటికి పూర్తి స్థాయి పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసి తరగతులను ముమ్మరంగా నిర్వహించనున్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవం

**నడిగూడెం, జూన్ 12 ప్రభాతవార్త**



మండలంలోని ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలో సోమవారం బొడ్రాయి ప్రతిష్ఠ మహోత ్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యాగశాలకు దేవతా మూర్తుల విగ్రహాలను తరలించి ప్రత్యేక పూజలు చేపట్టారు. మూడు రోజుల పాటు ప్రతిష్ఠా మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు జ్యోతిప్రజ్వలన, విఘే ్నశ్వర పూజ, రక్షాబంధనం, అంకురార్పణ ం, యాగశాల ప్రవేశం, మంత్ర జపములు, అగ ్ని ప్రతిష్ఠ, యగ్నాలు, పంచామృతాభిషేకాలు తదితర కార్యక్రమాలను ఎంతో నిష్ఠతో నిర్వహించారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలివచ్చి బొడ్రాయి ప్రతిష్ఠలో పాల్గొని కన్నులవిందుగా తిలకించారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామానికి చేరుకుని కార్యక్రమంలో పాల్గొని దేవతామూర్తుల కృపకు పాత్రులయ్యారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అత్యంత వైభవంగా కార్యక్రమాలు

# పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థుల సందడి

అడ్డగూడూరు, ప్రభాతవార్త :
సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మంగమ్మగూడెంలో పాఠశాల మెయిన్ గేటును మామిడి తోరణాలతో అరటి ఆకులతో పూలతో, బెలూన్స్‌తో అలంకరించి సావుపు చల్లి ముగ్గులు వేసి విద్యార్థినిలకు ఘన స్వాగతం పలకడానికి ఉపాధ్యాయ బృందం వేచి ఉన్నారు. మొట్టమొదటగా విచ్చేసినటువంటి సంధ్య 9వ తరగతి, ప్రవంతి 6వ తరగతి, అద్వితి, లాస్యశ్రీ 7వ తరగతి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు బొకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అలాగే ఈ సంవత్సరం ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చేటప్పుడు స్వయంగా దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఒక కథల పుస్తకం తేవాలని నిర్ణయించుకున్నారు. అలాగే పుట్టిన రోజు సందర్భంగా కూడా ఒక పుస్తకం పాఠశాలకు బహూకరించాలని నిర్ణయం తీసుకున్నారు. తెచ్చిన పుస్తకాలను ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్‌కు అందజేయడం జరిగింది. ఈ స్టోరీ బుక్స్ చదవడం వల్ల విద్యార్థుల యొక్క రీడింగ్ స్కిల్స్ అభివృద్ధి



చెందుతాయి. లైబ్రరీ బలోపేతం అవుతుంది. విద్యార్థుల ఈ నిర్ణయానికి పాఠశాల తరుపున ప్రిన్సిపల్ రూప, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# జన్మదినం సందర్భంగా రైతులకు ఊరట

ఆలేరు, జూన్ 12, ప్రభాతవార్త:
ఆలేరు మున్సిపల్ పరిధిలో 6వ వార్డు బహదూర్‌పేటకు చెందిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు దొంతుల నరేష్ తన జన్మదిన సందర్భంగా బహదూర్ పేట కమ్మగూడెం రైతులకు బాట వెంబడి ఉన్న ముళ్ళ చెట్లను పిచ్చి మొక్కలను తన సొంత నిధులతో సోమవారం రోజున తీసివేచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహదూర్ పేట నుండి కమ్మగూడెం నక్క బాట వెంబడి సుమారుగా అనునిత్యం 500 మంది రైతులు ఖరీఫ్ రబీ సీజన్లో వ్యవసాయంపై జీవనం సాగించే వాళ్ళు వర్షాలు కురిస్తే పోయే పరిస్థితి లేకుండా ఉన్నదని రైతుల బాధ చూడలేక జేసీబీ డోజర్ సహాయంతో రోడ్డు మరమ్మతు చేపట్టానని, గతంలో ఉపాది హామీ పథకం ఉంటే ఈ రోడ్డును మరమ్మతు చేసుకొనికి వీలుగా ఉండడంతో అనేకమార్లు రోడ్డు మరమ్మతు చేపట్టారని, కానీ ఇటీవల గత నాలుగు సంవత్సరాల నుండి బహదూర్ పేట ఆలేరు మున్సిపాలిటీలో విలీనం కావడంతో ఉపాది హామీ లేకపోవడంతో భారీ వర్షాలకు రోడం చిత్తడి మయం కావడంతో రైతుల బాదలు పట్టించుకునే నాదులే కరువయ్యారని, ఎరువులు విత్తనాలు దారి వెంబడి తీసుకుపోయే పరిస్థితి కూడా లేదని బహదూర్ పేట రైతులు



నరకయాతన అనుభవిస్తున్నారని, గతంలో స్థానిక ఎమ్మెల్యేకు స్థానిక ప్రజా ప్రతినిదులకు అధికారులకు వినతిపత్రం కూడా అందజేసిన సంఘటనలు కూడా ఉన్నాయని చెప్పారు. కేసీఆర్ రైతుల పక్షపాతి అంటున్నారని, కానీ బహదూర్ పేట రైతులు కన్నీళ్లకు పక్షపాతి అని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డును పరమత్తు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా రహీంఖాన్ పేట గోపాలమిత్ర సెంటర్‌లో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు భాగంగా కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డా.వల్లాల సంతోష్‌కుమార్, వీఏఎస్ పీవీసీ కూరెళ్ళ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ మర్రి మహేష్‌యాదవ్, దూడలలో యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సురేష్, రైతులు పాల్గొన్నారు.

# వెంకటపురంలో పండుగ వాతావరణంలో పాఠశాల పున: ప్రారంభం

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని దూది వెంకటాపురం ఉన్నత పాఠశాలలో పాఠశాల పున: ప్రారంభం కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా సమావేశాలు జరిగాయి. జడ్పీటీసి చామకూర గోపాల్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజన సదుపాయము, దుస్తులు మరిన్ని అవకాశాలను కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల పి.వెంకట్రావు, నరసింహాచారి, రవీందర్, రేఖ, విష్ణువర్ధన్, విశ్వరూపం, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చికెన్‌షాపుపై అధికారుల దాడులు

మోత్కూరు, ప్రభాతవార్త :
మోత్కూరు పురపాలక సంఘం పరిధిలో వాసన వస్తున్న చికెన్ విక్రయిస్తున్న స్నేహ చికెన్ సెంటర్‌కు మున్సిపల్ కమీషనర్ సీ.శ్రీకాంత్ తాళం వేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ .. నాణ్యమైన మాంసం మాత్రమే విక్రయించాలని, లేనియెడల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శ్రవణ్, సంతు, చారి, నరేందర్, నాగరాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతా

చందంపేట,12జూన్,ప్రభాతవార్త:
,గ్రామ అభివృద్దే ముఖ్యం అని,బిఆర్ఎస్ పార్టీలో కొనసాగ ుతానని నేరేడుగొమ్ము మం ిలం బచ్చాపురం సర్పంచ్ శ్రీదేవి జహ ర్‌లాల్ అన్నారు. సోమవారం స్థానిక ంగా జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామ ప్రజల



కోరికమేరకు బిఆర్ఎస్ పార్టీలో ఉంటానన్నారు.బిఆర్ఎస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని,గ్రామ అభివృద్దే తనకు ముఖ్యం అని ఆమె అన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ నాయకత్వంలో పని చేస్తానని తెలిపారు.

# క్రీడాకారుడు గణేష్‌కు కుంభం సన్మానం

భువనగిరి ప్రభాతవార్త:



అథ్లెటిక్ క్రీడాకారుడు మరికొండ గణేష్‌ను మంగళవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. క్రీడలతో ఆత్మస్థైర్యం, మానసిక ఉల్లాసం లభిస్తుందని, ప్రతి విద్యార్థి విధిగా వ్యాయామం చేయాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి తల్లిదండ్రులు చదువుతోపాటు విధిగా తమ పిల్లకు వ్యాయామంలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బిసుకుంట్ల సత్యనారాయణ, వడిచర్ల కృష్ణయాదవ్, కైరం కొండ వెంకటేష్, కుక్కదువు సోమయ్య, చల్లగురుగుల రఘుబాబు, తాదూరు చంద్రయ్య, తాదూరు నర్సింహ, గుర్రం శీను తదితరులు పాల్గొన్నారు.

# మండల ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షుడిగా పాండు

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



భూధాన్‌పోచంపల్లి మండల ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షుడిగా చొప్పరి పాండు నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని ఆ సంఘ జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు శెట్టి శ్రీనివాస్‌ముదిరాజ్, మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గండ్ల భాస్కర్ ముదిరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ .. ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బాండ ప్రకాష్ ముదిరాజ్, జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కొల్లల హరినాధ్ ముదిరాజ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కుంభంను కలిసిన ఐఎన్టీయూసీ నాయకులు

రాజాపేట ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ప్రెసిడెంట్ కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని సోమవారం హైదరాబాదులో తన నివాసంలో కలిసిని ఐఎన్‌టియుసి- 327 నాయకులు పుష్పగుచ్ఛం అందజేశారు. సెక్రెటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, రీజినల్ సెక్రెటరీ కునంగి శ్రీనివాస్, డివిజన్ ప్రెసిడెంట్, సుంకు సతీష్‌రెడ్డి, భువనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ మహేష్‌పాల్గొన్నారు.

## బిసిలకు పది లక్షలు ఇవ్వాలి

*తిరుమలగిరి 12 ప్రభాతవార్త*

ప్రభుత్వం 14 కులవృత్తులకు లక్ష కాదు పది లక్షల రూపాయలు ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్ష ఆర్థికసాయం 14 కులాలకు కాకుండా 136 కులాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకునే చివరి తేది జూన్ 20 కాకుండా జూలై 10 వరకు పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష ఆర్థికసాయం 14 కులవృత్తులకు మాత్రమే ఇస్తానని చెప్పడం హాస్యస్పదంగా ఉందని అన్నారు. రాష్ట్ర సాధన కోసం అనేక రకాల ఉద్యమాలు, పోరాటాలు, త్యాగాలు, ఆత్మ బలిదానాలు చేసుకున్నది బడుగు బలహీన వర్గాలేనని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు ఒక భిక్షగాడి వలే లక్ష రూపాయలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. కులవృత్తుల యంత్రాలు కొనడానికి 5 లక్షల నుండి 10 లక్షల



రూపాయలు అవుతుందని అటువంటప్పుడు ఒక లక్ష రూపాయలు ఏవిధంగా సరిపోతాయని ఆయన అన్నారు. రాష్ట్రం వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన బిసిలోని కులాలకు ఏ కార్పొరేషన్ నుంచి ఒక రూపాయి కూడా బిసి కులాలకు ఇవ్వలేదని అన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలకు బదులుగా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు వంగరి బ్రహ్మం, మంచే అంబాదాసు, మద్దూరు శేఖర్, ఎనగందుల రవి, వంగరి సోమకృష్ణ, తరుణ్‌పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య సేవలు నిర్వహించడం అభినందనీయం

*తుంగతుర్తి 12 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య సేవలు అందించడం అభినందనీయమని సూర్యాపేట జిల్లా డిఎస్పీ నాగభూషణం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యాభారతి ఉన్నత పాఠశాలలో కృష్ణవేణి ఫౌండేషన్ అపోలో స్పెక్ట్ర వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. అందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో కృష్ణవేణి ఫౌండేషన్ ముందుకు రావడం పట్ల ఆయన హర్షం వక్తం చేశారు. ముఖ్యంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుండెకు సంబంధించిన వైద్య సేవలు అందించడం పట్ల ఆయన అభినందించారు. ఈ మేరకు కృష్ణవేణి ఫౌండేషన్ చైర్మెన్ కృష్ణవేణి మాట్లాడుతూ తాను నియోజకవర్గ పరిధిలో ఉన్న పేద కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు అందించడం కోసం ఎల్లప్పుడు ముందు ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా 200 మందికి ఉచితంగా ఈసిజి, టుడికె, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి ఫౌండేషన్ చైర్మెన్ సూరారపు కృష్ణవేణి, సిఐ నాగార్జునగౌడ్, ఎస్ఐ డానియల్, ఇండియన్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు సయ్యద్



ఇస్మాయిల్, అపోలో స్పెక్ట్ర హాస్పటల్ సిబ్బంది డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, జర్నలిస్టులు యాదగిరి, సూర్యప్రకాష్, ఒరుగంటి శ్రీనివాస్, ఒరుగంటి సుభాష్, రమేష్, రామచంద్రు, మజీద్, ఎల్లయ్య, నజీర్, రాజుతో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక వనరులు, ప్రత్యేక నిధిపై ప్రజా సంఘాల నాయకులకు అవగాహన కలిగి ఉండాలి

*తుంగతుర్తి 12 ప్రభాతవార్త*

స్థానిక వనరులతో పాటు ప్రత్యేక నిధిపై ప్రజా సంఘ నాయకులు అవగాహన కలిగి ఉండాలని కాసా జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ తెలుగు రాష్ట్రాల కో ఆర్డినేటర్ ఎన్.ప్రేమ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో ప్రజా సంఘాల నాయకులకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు గ్రామాలలో బలోపేతమై ప్రభుత్వ పరంగా పొందే మానవ వనరులు అనగా భూమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అణగారిన వర్గాలకు కేటాయించబడిన ప్రత్యేక నిధులపై పోరాడి సాధించుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రజా సమస్యలు తాగునీరు, విద్య, డ్రైనేజీ, వైద్యం తదితర సమస్యల పరిష్కారం కోసం సంఘాలుగా ఏర్పడి కృషి చేసి సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా



సంఘాల నాయకులు గొడ్డలి నరసన్న, మంగమ్మ, శ్రీను, గంగయ్య, సైదమ్మ, మల్లిక, సంస్థ వాలంటీర్లు ధనమ్మ, బద్రు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జడ్‌పీ చైర్మన్ కుసుమ జగదీష్‌కు ఘననివాళ్లు

*ఆలేరు, జూన్ 12, ప్రభాతవార్త:*

పద్మశాలి ముద్దుబిడ్డ, తెలంగాణ ఉద్యమకారుడు ములుగు జెడ్‌పీ చైర్మన్ కుసుమ జగదీష్ అకాల మరణం ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి నరసింహులు ఆధ్వర్యంలో స్థానిక రైల్వే గేట్ ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం నాయకులు సోమవారం రోజున చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాలులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో చురుకైన పాత్ర పోషించి ములుగు చైర్మన్‌గా బాధ్యతలు కొనసాగిస్తున్న కుసుమ జగదీష్ అకాల మరణం తెలంగాణ పద్మశాలి సంఘంకు తీవ్రలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు బాలస్వామి, పాసిగంటి శ్రీనివాస్, రాచర్ల నరసింహులు, కందగట్ల నరేందర్, గుజ్జా అశోక్, మెరుగు కృష్ణమూర్తి, బేతి శ్రీను, కందగట్ల సురేందర్, పల్లాల సుదర్శన్, సుల్తాన్ రాజు, కటకం సుదర్శన్, పెండెం శ్రీనివాస్, బోగ సంతోష్, బింగి గణేష్, పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి, ఎమ్మెల్యే

*తుంగతుర్తి 12 ప్రభాతవార్త*



తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి మాతృమూర్తి మనోరమ(97) ఇటీవల మృతి చెందారు. దీంతో సోమవారం గోపాల్‌రెడ్డి స్వగృహంలో విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ రజాక్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, గొట్టిపర్తి ఎంపిటిసి కేతిరెడ్డి లతా విజయ్‌కుమార్‌రెడ్డి, కుంటపల్లి సర్పంచ్ కోతి సురేందర్‌రెడ్డితో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## స్కూల్ బస్సు, బైక్ ఢీకొని వ్యక్తి మృతి

*తిరుమలగిరి 12 ప్రభాతవార్త*



స్కూల్ బస్సు, బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మున్సిపాల్టీ కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాల్టీ కేంద్రానికి చెందిన ఎం.డి.యాకుబ్(57) తెలంగాణ చౌరస్తా నుండి బైక్‌పై పాత గ్రామంలోని తన ఇంటికి వస్తున్న క్రమంలో వినాయకుని గుడి సమీపంలో స్కూల్ బస్సు బైక్ ఢీకొని యాకుబ్ ఎగిరి డివైడర్ మీద పడగా తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలులో భాగంగా మహిళా సంక్షేమ కార్యక్రమం

*కేతేపల్లి, జూన్ 12, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలులో భాగంగా తెలంగాణ మహిళా సంక్షేమ శాఖ జూన్ 13న కట్టంగూర్ యంఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ నిర్వహించు కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా జెడ్పి చైర్‌పర్సన్ బండా నరేందర్‌రెడ్డి నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరవుతున్న ఈ కార్యక్రమమునకు మన కేతేపల్లి మండలం ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు పత్రిక సోదరులు, అంగన్వాడీ టీచర్స్, అంగన్వాడీ ఆయా, స్వయం సహాయ సంఘము సభ్యులు, వైద్య సిబ్బంది అందరూ హాజరు కావలసిందిగా కోరారు.

## కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

*గుర్రంపోడ్, జూన్12, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్దిదారులు 10 మందికి రూ. 10,01,160 విలువలగల చెక్కులను ఒక్కొక్కరికి రూ. 1,00,116లు చొప్పున గుర్రంపోడ్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీసు ఆవరణలో చెక్కుల పంపిణీ చేసిన నల్లగొండ జిల్లా యంపిపిల ఫోరం అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, గుర్రంపోడ్ ఎమ్మార్వో ఇంద్రపల్లి హుస్సేన్ ఈకార్యక్రమంలో లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్‌పి మండల కన్వీనర్‌గా ఖాసీం

*త్రిపురారం,12జూన్,ప్రభాతవార్త:*



వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పి) మండల కన్వీనర్‌గా షేక్ ఖాసీం నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు.సంఘం కో కన్వీనర్‌లుగా జొన్నలగడ్డ నరేందర్,తవుడబోయిన చంద్రశేఖర్,అనుముల నారాయణరెడ్డి, కొండ మల్లయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కొరకు సంఘటితంగా పోరాడాలన్నారు.

# తాగునీటి సమస్యను...పట్టించుకోని మిషన్‌భగీరథ అధికారులు

## -మండల సభలో అధికారులపై సర్పంచులు గరం గరం

## -మండలాభివృద్ధికి అందరూ సహకరించాలి: ఎంపిపి

*మిర్యాలగూడ రూరల్, జూన్ 12 ప్రభాతవార్త*

వేసవికాలంలో తాగునీటి కోసం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సంబంధిత మిషన్ భగీరథ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని వివిధ గ్రామాల సర్పంచులు సోమవారం మండల సర్వసభ్య సమావేశంలో అవేదన వ్యక్తం చేశారు. సోమవారం మిర్యాలగూడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అధ్యక్షత నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్‌నగర్, వాటర్‌ట్యాంక్‌తండా, జాల్వాబావితండా సర్పంచులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి0, ధరావత్ రామచందర్‌నాయక్, పద్మలు మాట్లాడుతూ తమ గ్రామాల్లో మిషన్‌భరగీథ ద్వారా తాగునీరు సరఫరా కాకపోవడంతో మంచినీటి కోసం ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని మిషన్‌భగీరథ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నేటి సమస్య పరిష్కారం కాలేదన్నారు. శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బతండాలో వారం రోజుల నుండి నీటి సరఫరా కాకపోవడంతో తండా వాసులు అల్లాడుతున్నారని సర్పంచ్ వెంకటరమణచౌదరి వాపోయారు. మిర్యాలగూడ జడ్‌పిటిసి, తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు కోసం ప్రజలు ఇబ్బందులుపడుతుంటే మిషన్‌భగీరథ అధికారులు ఏం చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సంబంధితశాఖ ఎఈ వెంకట్‌రెడ్డిపై మండిపడ్డారు. ప్రజాప్రతినిధులు తాగునీటి విషయమై అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ సమస్య పరిష్కారం చేయకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. దున్నపోతు మీద వాన పడినట్లుయిందని, మిషన్ భగీరథ అధికారుల పనితీరు ఇలా ఉందన్నారు. అధికారుల తీరు మారాలని, నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో






వెంటనే సమస్య పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మిర్యాలగూడ ఎంపిపి సరళహన్మంతరెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, ఎంఇఓ బాలాజీనాయక్, ఎఇలు చిల్లంచర్ల అదినారాయణ, మౌనిక, ఉమామహేశ్వరి, ఎంపిఓ వీరారెడ్డి కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు,ఎపిఎంలు కృష్ణమూర్తి, శేషన్న, మండల వ్యవసాయాధికారిణి స్టేపీగ్రామ్,సర్పంచులు ధరావత్ రామచంద్రునాయక్, అల్జెండర్, పశువైద్యాధికారి డాక్టర్ అనుదీప్, వెటర్నరీ జానిపాషా, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నల్లగొండ పట్టణంలో 2కె రన్ కార్యక్రమం

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నల్లగొండ పట్టణంలో 2కె రన్ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ముఖ్య అతిధిగా, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అతిధిగా హాజరయ్యారు. నాగార్జున కళాశాల వద్ద బెలూన్లు వదిలి, జెండాను ఊపి గుత్తా సుఖేందర్‌రెడ్డి 2కె రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే విద్యార్థులతో కలిసి రన్నింగ్‌లో పాల్గొన్నారు. అనంతరం క్లాక్ టవర్ దగ్గర జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరం ఆరోగ్యంగా ఉంటేనే బంగారు తెలంగాణ సాధ్యం అవుతుందన్నారు. నేటి రోజుల్లో వ్యాయామం, ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయి అన్నారు. దీనితో జీవన ప్రమాణాలు కూడా మారిపోయాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో ఎంతో మంది యువకులు గుండె సంబంధిత మరణిస్తున్నారన్నారు. ప్రతి రోజు వ్యాయామం, యోగా వాకింగ్‌లలో ఏదైన ఒక్కడి తప్పకుండా చెయ్యాలని ఆయన సూచించారు. పార్కులు, క్రీడా ప్రాంగణాలు అన్నింటిని అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆలోచన విదానంతో నల్లగొండ పట్టణం గొప్పగా అభివృద్ధి చెందిందని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రం అభివృద్ధికి రూ. 1000కోట్లకు పైగా నిధులను ముఖ్యమంత్రి కేసిఆర్ కేటాయించారని తెలిపారు. నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి



మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కలిగించడానికి శాఖలవారిగా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి 50వేల కంపెనీలు వచ్చాయన్నారు. నల్లగొండలో 2014 ముందు ఎలా ఉన్నది. 20 సంవత్సరాలుగా నల్లగొండ ప్రజలు గోసపడ్డారని ఆయన అన్నారు. రూ. 1200కోట్లతో పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు క్లాక్ టవర్ సెంటర్ అభివృద్ధి రోడ్లు, పార్కులు, అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రూ. 75కోట్లతో ఐటి హబ్ నిర్మాణం పనులు జరుగుతున్నట్లు తెలిపారు. బడుగు బలహీన దళిత గిరిజన మైనార్టీ ఈబిసీలకు సంబందించిన విద్యార్థులు చదువుకోవడానికి ఎన్జీ కళాశాలను 1500 మందికి మాత్రమే డిజైన్ చేశారని తెలిపారు. ఆ కాలేజీలో 5500 మంది చదువుకుంటున్నారని సిఎం దృష్టికి తీసుకువెళ్తే వెంటనే రూ.36కోట్లు ఇచ్చి నూతన భవనాలు నిర్మించాలని ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఉదయ సముద్రం ట్యాంక్‌బండ్, వల్లభరావు చెరువు, నెక్లస్ రోడ్డు, ఛాయా పచ్చల సోమేశ్వర వెంకటేశ్వర స్వామి ఆలయాల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, జిల్లా ఎస్పి అపూర్వరావు, అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు, అడీషనల్ ఎస్‌పి కెఆర్‌కె ప్రసాద్‌రావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డే

## గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి

## అపూర్వరావుప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కొరకు కృషి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖకు మరింత చేరువ చేయ్యడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు



స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని పిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.


# బడికి స్వాగతం సుస్వాగతం

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :*

వేసవి సెలవుల తర్వాత విద్యార్థి లోకం మళ్లీ బడిబాట పట్టింది పలు పాఠశాలలో సోమవారం నూతన విద్యా సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రాథమికోన్నతన పాఠశాల పాలెంలో విద్యార్థులను ఉపాధ్యాయులు తరగతి గదిలోకి రంగులు గాలి బుడగలు, మామిడి తోరణాలు, పుష్పాలు, నూతన పుస్తకాలతో ఆహ్వానించి బడికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వంటల వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు టి. నర్సింహ్మామూర్తి, సిహెచ్, నర్సయ్య, సుష్మ, యాదమ్మ పాల్గొన్నారు.

## పీపుల్స్ మార్చ్ 1000 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి

*కేతేపల్లి, జూన్12, ప్రభాతవార్త:*



సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ 1000 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేయడం జరిగింది. దేవరకొండ నియోజకవర్గంలో కేతేపల్లి మండలంలోన కాంగ్రెస్‌నాయకులు 1000కిలో మీటర్లు పూర్తయిన సందర్భంగా వేదాసు వెంకయ్య, మాజీ శాసన సభ్యులు నకిరేకల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది. ఈ పాదయాత్రలో పాల్గొన్న వారు ఎండి యూసుఫ్‌జానీ, టిపిసిసి ముస్లి మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి,జిల్లా కార్యదర్శి కోట పుల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షులు భయ్యా ముత్తయ్య, మట్టి అంతయ్య, దండు ఎల్లయ్య, బుద్దే వెంకన్న పాదయాత్రలో తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్థంభాల పంపిణిలో అధికారుల జాప్యం

*చింతపల్లి,12జూన్,ప్రభాతవార్త:*



వ్యవసాయ అవసరాలకై విద్యుత్ మోటార్‌కు కరెంటు సరఫరా నిమిత్తం స్తంభాల మంజూరుకు మండల కేంద్రంలోని భీనామోని రాములు అనే రైతు 8వేల రూపాయలు విద్యుత్ లైన్‌మెన్‌కు చెల్లించినప్పటకీ సకాలంలో విద్యుత్ పోళ్లు అందించకపోవడం కారణంగా రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది.భీనామోని రాములు తన వ్యవసాయ భూమిలో బోరు వేసి కరెంటు స్తంభాలకై స్థానిక లైన్‌మెన్‌కు 8వేల రూపాయలు రెండు నెలల క్రితమే చెల్లించగా,రైతు సబ్ స్టేషన్ చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా విద్యుత్ అధికారులు స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు.తనకు సకాంలంలో విద్యుత్ పోల్స్ అందించకపోవడంతో తీవ్రంగా నష్టపోయానని రైతు ఆరోపించారు.తన కంటే వెనుకకు డబ్బులు చెల్లించినవారికి 5రోజులలో విద్యుత్ స్తంభాలు ఇవ్వగా,తాను డబ్బులు చెల్లించి 2నెలలు దాటినప్పటకీ విద్యుత్ స్తంభాలు ఇవ్వలేదని,ఇప్పటికైనా సంబందిత ఉన్నతాధికారులు స్పందించి, విద్యుత్ పోల్స్ అందించి, వ్యవసాయానికి సహకరించాలని రైతు పత్రికాముఖంగా విజ్ఞప్తి చేశారు.ఇదిలా ఉండగా ఇలాంటి సమస్య మండలంలో అనేక మంది రైతులు ఎదుర్కొంటున్నారు. డబ్బులు చెల్లించి నెలలు గడుస్తున్నప్పటకీ స్థానిక విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సకాలంలో విద్యుత్ పోల్స్,తీగలు,తదితర సామాగ్రిని అందించకపోవడంతో రైతులు వ్యవసాయపరంగా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై సంబందిత జిల్లా అధికారులు స్పందించాలని మండల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. అయా మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు కౌన్సిలర్లు, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు, విద్యార్థులు, యువకులు, పోలీస్ శాఖ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర కిష్టమ్మ మృతి బాధాకరం

*చింతపల్లి,12జూన్ ప్రభాతవార్త:*

చింతపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్ర జగన్ తల్లి కిష్టమ్మ మృతిబాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. కిష్టమ్మదశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని ,ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓరుగంటి యాదయ్య, దండేటికార్ ప్రసాద్,వింజమూరి కృష్ణయ్య,మాసని పెద్దయ్య, సిమర్ల శ్రీను యాదవ్, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# ముస్లిం మైనారిటీ బంధు ప్రకటించాలి

వేములపల్లి, జూన్ 12 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మైనారిటీల అభివృద్ధి సంక్షేమంపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా దళితులకు అందిస్తున్న దళితబంధు పథకాన్ని మైనారిటీలకు మైనారిటీ బంధును ప్రకటించాలని వేములపల్లి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సోయల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తానని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ 2018 నుంచి నేటి వరకు మైనార్టీలకు ఏమాత్రం అభివృద్ధి చేయకపోగా మైనార్టీ కార్పోరేషన్ నుంచి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం అందించే సబ్సిడీ



రుణాలను నిలిపివేశారని ఆరోపించారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న మైనార్టీల కోసం మైనార్టీ బంధును ప్రవేశపెట్టాలని కోరారు. ఈసమావేశంలో మైనార్టీ నాయకులు మహ్మద్ అలీ, ముబీన్, సజ్జు, నవీద్, అక్బర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన చైతన్య యాత్రను విజయవంతం చేయాలి: రాజారమేష్‌యాదవ్

హాలియా, ప్రభాతవార్త. జూన్ 12:

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి సమక్షంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఈనెల 14వ తేదీ నుంచి నిర్వహించే గిరిజన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గిరిజనులకు గిరిసన బంధు ఇస్తామని మోసం చేసిన ఘనత బీఅర్ఎస్ పార్టీ, సీఏం కేసీఅర్‌దేనన్నారు. రాష్ట్రంలో 11 లక్షల మంది పోడు భూమి సాగుదారులు ధరఖాస్తు చేసుకుంటే 3 లక్షల మందికి పోడు భూముదారులకు పట్టాపాస్‌బుక్‌లు ఇవ్వడం ఎంత వరకు సమంజసంమన్నారు. వెంటనే అర్హులైన వారికి పాస్‌బుక్‌లను ఇవ్వాలన్నారు. గిరిజన చైతన్య చైతన్య యాత్రలో అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు, మేరావత్ మునినాయక్, ఐతగోని సతీష్‌గౌడ్, సురేష్, దిలీప్‌రెడ్డి, గుర్రం అమరేందర్‌రెడ్డి, కిలారి మురళి, అజ్జు, పీబీ రవి, నకిరేకంటి సైదులు, బొంగరాల ఏసురాజు, నాగరాజు, శర్మ, శ్రీకాంత్, నర్సింహా, సురేష్, సాజిద్, శ్రీకాంత్, మధుగౌడ్, శివకృష్ణ, గౌతమ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజు మృతి బాధాకరం

### దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్

డిండి, జూన్ 12 ప్రభాతవార్త



డిండి మండలం బొగ్గులదోన గ్రామానికి చెందిన వేముల రాజు ఇటీవల ఈతకు వెళ్లి ప్రమాదశాత్తు మరణించారు. సోమవారం వేముల రాజు చిత్ర పటానికి దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజు మృతి బాధాకరం అని ఆయన అన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ తండు వెంకటయ్య, సర్పంచ్ తండు కవిత చంద్రయ్య, తండు శ్రీను, మాజీ ఉపసర్పంచి నారోజు వెంకటేశ్వర్లు, గడ్డం వెంకటయ్య, భూతం రవి, పోల్దాస్ వెంకటయ్య కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప దేవాలయ శ్లాబ్ నిర్మాణ పనులు ప్రారంభం

చిట్యాల, జూన్ 12 ప్రభాతవార్త

మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయం మొదటి అంతస్తు శ్లాబ్ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, చందా రవీందర్, వనమా వెంకటేశ్వర్లు, తెరటుపల్లి హనుమంతు, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, పొన్నం లక్ష్మయ్య, పోకల అచ్చాలు, చిట్యాల రవి, పోకల అచ్చాలు, చిట్యాల రవి, రంగ వెంకన్న, జయారపు శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

## అవిలయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నాగారం 12 ప్రభాతవార్త



నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ చైర్మెన్ ఆవుల సతీష్‌యాదవ్ తండ్రి ఆవుల అవిలయ్య ఇటీవల మరణించడంతో సోమవారం తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆయన కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, శేఖర్‌రెడ్డి, దేవాలయ వైస్ చైర్మెన్ మామిడి మల్లయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నాతి మహేష్‌గౌడ్, జంపాల రాజు, మణి, పద్మయ్య, వేల్పుల వెంకన్న తదితరులు ఉన్నారు.

## గత తొమ్మిది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందింది: ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త. జూన్ 12:



గత తొమ్మిది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందిందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ 2కే రన్‌ని జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఏం కేసీఅర్ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. సీఏం కేసీఅర్‌కు ప్రతి ఒక్కరూ వెన్నుదన్నుగా నిలిచి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఎంతో ఉన్నదని, కష్టపడే వారికి వెన్నుదన్నుగా నిలిస్తే అభివృద్ధిని పరుగులు పెట్టించే విధంగా దోహదపడుతుందన్నారు. అనంతరం 2కే రన్‌లో విజేతలైన వారికి మెమెంటో,, మెడల్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జెడ్‌పీటీసీ ఇరిగి పెద్దులు, మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, నల్లగొండ సుధాకర్, సీఐ గాంధీనాయక్, బీసన్న, ఎస్.ఐలు, క్రాంతికుమార్, శోభన్‌బాబు, పరమేష్, అయా మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, విద్యార్థులు, యువకులు, పోలీస్ శాఖ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ లెఫ్టినెంట్ కమాండర్ భార్య ఆత్మహత్య

తుర్కపల్లి ప్రభాతవార్త:

ఆర్మీ లఫ్టినెంట్ కమాండర్ భార్య ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన మిర్యాల గణేశ్ ఆర్మీలో లెఫ్టినెంట్ కమాండర్‌గా గుజరాత్ రాష్ట్రంలో పనిచేస్తున్నాడు. భార్య మహేశ్వరి(36), కుమారుడు జశ్వంత్, తల్లి పోషమ్మ ఉన్నారు. గణేశ్ నెలరోజులపాటు కుటుంబ సభ్యులతో సెలవులు గడిపి పది రోజుల క్రితమే విధుల్లో చేరేందుకు గుజరాత్ వెళ్లాడు. ఈయన తల్లి పోషమ్మ కూడా ఇటీవల సైనికి పూరిలో ఉంటున్న పెద్ద కుమారుడి ఇంటికి వెళ్లింది. మహేశ్వరి కుమారుడితో కలిసి మాధాపూర్‌లో ఉంటుంది. ఆదివారం సంత జరుగుతుండడంతో కుమారుడు కూరగాయలు తెచ్చేందుకు వెళ్లాడు. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహేశ్వరి కుమారుడు వచ్చే సరికి ఫ్యాన్‌కు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది.



మహేశ్వరికి కొంతకాలంగా మానసిక స్థితి సరిగా లేక చికిత్స పొందుతోంది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. మానసిక సమస్యలను తట్టుకోలేకనే తన తల్లి ఆత్మహత్య చేసుకుందని జశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మెసయ్య తెలిపారు.

## ఉన్నతమైన పౌరులుగా ఎదగాలి: ఎస్ఎంసి చైర్మన్

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని కుర్రారం పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఉచిత పాఠ్యపుస్తకములు, యూనిఫాంల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సదుపాయం ఉపయోగించుకొని విద్యార్థులందరూ కూడా ఉన్నతమైన పౌరులుగా ఎదగాలని, అప్పుడే ప్రభుత్వం కల్పిస్తునటువంటి ఈ అవకాశానికి అర్థం ఉంటుందని ఎస్ఎంసి చైర్మన్ భూపతి యాదగిరి అన్నారు. ఈ కార్యక్రమంలో జూకంటి ఐలయ్య, ప్రధానోపాధ్యాయులు బి.పరమేష్, ఉపాధ్యాయులు బి.కరుణ, ఎస్.రాజు, వి.లక్ష్మీ సామ్రాజ్యం, ఈ.సుజాత, కే.కళ్యాణి, పాఠశాల సిబ్బంది, మేడి శ్రీనివాస్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఎల్ఆర్

వేములపల్లి, జూన్ 12 ప్రభాతవార్త



వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన పానుగుండ్ల రామారావు మాధవి కుమార్తె పానుగుండ్ల అన్నపూర్ణ వివాహవేడుకలో మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పుట్టల సునీతకృపయ్య, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, ఎస్సి సెల్ జిల్లా వైస్ చైర్మన్ పుట్టల శ్రీనివాస్, రావు ఎల్లారెడ్డ, భరత్, వినయ్ కుమార్; ముత్యాల రవి, పేరపాక సతీష్, దైద గిరి, గంట నర స్ింయ్య, ముత్యాల సతీష్; పానుగుండ్ల హరిప్రసాద్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందించిన బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామానికి చెందిన గాజుల నారాయణ కూతురు ఆశ్వినికి వివాహం నిశ్చయంగా నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక సహాయం అందించాలని ఆ కుటుంబం కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వెంటనే స్పందించి పెళ్లికూతురికి ఆర్థిక సహాయంతో పాటు పెళ్లి చీర అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళం జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల్ల కాంతయ్య, ఉపసర్పంచ్ తిరుపతి,కెసిఆర్ సేవాదళ మండల అధ్యక్షుడు అమరగాని శ్రీనివాస్‌గౌడ్,తోట శంకర్,రేవెల్ల సంపత్,రజిత,సంజీవ్,మానసలు పాల్గొన్నారు.

## టూ కే రన్‌కు వెళ్లిన యువత

ఎలిగేడు,ప్రభాతవార్త :




తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పెద్దపల్లిలో పోలీస్‌శాఖ నిర్వహించిన టుకే రన్‌కు జూలపల్లి,ఎలిగేడు మండలాల నుండి పెద్ద మొత్తంలో యువత తరలివెళ్లారు.జూలపల్లి ఎస్సై ఎ.వెంకటకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచి మహంకాళి తిరుపతి,బిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ జెట్టి సతీష్,కానిస్టేబుల్ వేల్పుల సతీష్,వేల్పుల గట్టయ్య, బొల్లంతయ్య, వెంకటేష్, ప్రేమ్,ఇరుగురాల ఆంజనేయులు హరీష్, శ్రీనివాస్, కనకిరెడ్డి, రమేష్, రాములతో పాటు పలువురు తరలివెళ్లారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బిజెపి నాయకుడు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని వివిరావుపేట గ్రామ శివారులో ఓ నిరుపేద



కుటుంబానికి చెందిన భార్య భర్తలు నివసిస్తుండగా ఆకస్మాత్తుగా అనారోగ్యంతో భార్య మృతి చెందగా అంత్యక్రియలకు డబ్బులు లేక బాధపడుతున్న విషయం తెలుసుకున్న బిజెపి యువనాయకుడు నిశాంత్ కార్తీకేయ వెంటనే స్పందించి రూ.5వేలను ఆర్థికంగా సాయంగా పంపించగా మల్లాపూర్ మండల బిజెపి శ్రేణలు రూ.5వేలను బాధిత కుటుంబానికి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వంశీగౌడ్, మోహన్‌రెడ్డి, కంబాల విష్ణు, మహేంధర్‌రెడ్డి, పెనుకుల ఆశోక్, ముతిక్కల శ్రీకాంత్, నరేష్‌రాజు, తదితరులున్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేసే సమయం ఆసన్నమైందని టిపిసిసి ఉపాధ్యక్షుడు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సోమవారం ఎలిగేడు మండల కేంద్రంలో గ్రామ కమిటీలు యూత్ కమిటీలు మహిళా కమిటీలను ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ ఎలిగేడు గ్రామ అధ్యక్షునిగా సింగిరెడ్డి రాం చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా కవ్వంపల్లి స్వామి, ముంజంపల్లి మల్లేశం,ప్రధాన కార్యదర్శిగా బండ రమేష్,ప్రచార కార్యదర్శిగా భోగే సతీష్, కార్యదర్శిగా బుర్ర గణేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లుగా కోటా శ్రీకాంత్,ఉపాధ్యక్షులుగా బుర్ర అజయ్,యశల శివ,ప్రధాన కార్యదర్శిగా



ఎండి షకిల్,ప్రచార కార్యదర్శిగా కోడూరి సాయి,కార్యదర్శిగా ముంజంపల్లి మల్లేష్,మహిళా గ్రామకమిటీ అద్యక్షురాలుగా వెంగళదాస్ మమత, ఉపాధ్యక్షురాలుగా ముంజంపల్లి మంగ,ప్రధాన కార్య దర్శిగా ముంజంపల్లి కనుకమ్మ,సభ్యులు కోడూరు ఆంజనేయులు,న్యాతరి భూమ య్య, ముంజంపల్లి చంద్ర య్య, ముంజంపల్లి సాయిలు, కుడుదుల తిరుపతి, బండ అశోక్,బావు సంపత్, మండల చిన్న గట్టయ్య, సత్తు రఘు, ముంజం ముత్యాలు, కవ్వం పల్లి రమణాయ్య, అడ్డ గుంట సంపత్‌లను నియ మించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సామ రాజేశ్వర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కోరుకంటి వెంకటేశ్వ రరావు,అమ్ముల శ్రీనివాస్,కెంశెట్టి విద్యా సాగర్,అమ్ముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇళ్ళ పట్టాల పంపిణీ విచారణలో అనర్హుల ఎంపిక

### -సరైన విచారణతో అర్హులను ఎంపిక చేయాలని కలెక్టర్‌కు గ్రామస్థుల ఫిర్యాదు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

కొనరావుపేట గ్రామంలో సంబంధితాధికారులతో ప్రభుత్వ ఇళ్ళ పట్టాల లబ్ధిదారులలో సరైన విచారణతో అనర్హులను కాకుండా అర్హులను ఎంపిక చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు మెట్‌పల్లి మండలంలోని కొనరావుపేట గ్రామస్థులు సోమవారం ఫిర్యాదు పత్రం చేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ ఇళ్ళ కొరకు అప్పటి ప్రభుత్వం 5.36గుంటల భూమి కొనుగోలు చేయగా అట్టి ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. కాగా త నెలలో కూడా ఇళ్ళ పట్టాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించగా గ్రామ పంచాయితీలో 211 మంది దరఖాస్తు చేసుకున్నామని ఈనెలలో రెవెన్యూ అధికారుల ఆధ్వ ర్యంలో గ్రామసభ నిర్వ హించి 90మంది లబ్ది దారులను ఎంపిక చేసినట్లు తెలిపి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియ జేయాలని కోరగా ఎంపిక చేసిన లబ్దిదారుల్లో అనర్హులు న్నారాని గ్రామ సభ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. అనంతరం రెవెన్యూ అధికారులు మళ్ళీ సుమారు 100మంది దరఖాస్తుదారుల పేర్లు నమోదు చేసుకుని విచారణ జరపకుండానే పాత, కొత్త దరఖాస్తుదారుల్లో నుండి 115 మంది అర్హులని గుర్తించి వారికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలుసుకుని ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగే స్థలానికి వెళ్ళి స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో అనర్హులను కాకుండా అర్హులను గుర్తించి పట్టాలు ఇప్పించాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే సరైన విచారణ చేపట్టి అర్హులను గుర్తించిన పిదపే పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఆర్డీఒను చేశారాని తెలిపి పట్టాల పంపిణీ నిలిపివేశారు. ఇట్టి ప్రభుత్వ ఇళ్ళ పట్టాల పంపిణీలో రెవెన్యూ అధికారులతో గతంలో కాకుండా సరైన విచారణ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళ పట్టాలు అందజేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం లక్ష్మి, గడ్డం నర్సు, గడ్డం నడ్పిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలో విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### -మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



నర్సరీలో పనిచేసే సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ తెలిపారు. సోమవారం పట్టణంలోని రేగుంట వార్డులో ఉన్న నర్సరీని మున్సిపల్ చైర్‌పర్సన్ పరిశీలించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ నర్సరీలో గృహిణిలకు కావాలసిన పూల మొక్కలు, పండ్ల మొక్కలు పెంచాలని ఆదేశించారు. డివైడర్ల మధ్యలో పూల మొక్కలు, రోడ్డుకు ఇరువైపుల నాటి వాటికి సంరక్షణ చర్యలు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. శివారు ప్రాంతాలలో కోతుల కొరకు పండ్ల మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ముజిబ్, అనిల్, గంగరాణి, జనార్ధన్, హరితహారం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణానికి చెందిన శ్రీనివాస్‌రావు (సుప్రభాత్ హోటల్) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని వారి స్వగృహం జగిత్యాలలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలసుకున్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. వెంట నాయకులు రామ్మోహన్‌రావు,కత్రోజ్ గిరి,వొంటి పులిరాము, ప్రశాంత్‌రావు, రమేష్‌రావు,దివాకర్‌రావు,రాకేష్, ఉన్నారు.

## కరపత్రం ఆవిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని వెల్లుల్ల రోడ్‌లో మౌంట్ శ్రీశైలే అపార్ట్‌మెంట్స్ ఆధ్వర్యంలో శ్రీ అవిఘ్న బిల్డర్ హైదరాబాద్ నిర్వహకులు మెట్‌పల్లిలో చేపట్టనున్న సంబంధిత కరపత్రాలను మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఎండి షాకీర్, సంస్థ డైరెక్టర్ మారంపల్లి శ్రీనివాస్, ఏపూరి శ్రీనివాస్, మారంపల్లి సత్యనారాయణ, రాంప్రసాద్, అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సరస్వతి విగ్రహావిష్కరణ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని కొండ్రికర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా సరస్వతి అమ్మవారి విగ్రహానికి పురోహితులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, యాగం నిర్వహించి వేదమంత్రోచ్చరణాల మధ్య ప్రతిష్టించగా భక్తులు, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈమేరకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రాజగంగు, ఉపసర్పంచ్ గంట రాజేశ్వర్, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డబలల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలు జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలి

## పేదల డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు వచ్చేంతవరకు అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తాం

*మోతె, జూన్ 12, ప్రభాతవార్త:*

అర్హులైన పేదలకు బడల్ బెడ్‌రూమ్ ఇల్లు దక్కేంతవరకు అలుపెరగని పోరాటాలకు పేదలు సిద్దం కావాలని వారికి సీపీఎం పార్టీ అన్ని వేళలా అండదండలు ఇస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం మోతె మండల కేంద్రంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలను పూలమాల వేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతె మండలం రావిపహాడ్, అప్పన్నగూడెం విబాలాపురం, నాగయ్యగూడెం, మోతె గ్రామాల్లో ప్రభుత్వం నిర్మించిన డబల్‌బెడ్ రూం ఇళ్లను పేదలకు ఇవ్వకుండా వ్యవసాయ భూములు, ఇల్లు, ఇళ్ల స్థలాలు ఉద్యోగాలు ఉన్న వారికి డబల్ బెడ్‌రూమ్ ఇండ్లలో లబ్దిదారులుగా గుర్తించారని ఆరోపించారు. రేషన్ కార్డులేని వారిని కూడా డబల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్దిదారుల గుర్తించడం సిగ్గు చేటు అన్నారు. ఆయా గ్రామాల్లో అర్హులైన పేదలు ఉంటే వారికి కాకుండా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే డబల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఒక్కొక్క లబ్దిదారుడి నుండి ఏడు వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు తీసుకున్నారని అన్నారు. ఇంత పెద్ద మొత్తంలో అవినీతి అక్రమాలు జరుగుతుంటే వీటిని అడ్డుకోవాల్సిన స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పేదల మీద ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ కు ఏ మాత్రం ప్రేమ ఉన్న వెంటనే అర్హులైన పేదలకు డబల్‌బెడ్ రూం ఇండ్లను ఇవ్వాలని కోరారు. పేదలకు డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు కావాలని పోరాటం చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు పై దాడి చేసిన మోతె ఎస్ఐ మహేన్



వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పేదలు ఐక్యంగా ఉండి అలుపెరగని పోరాటాలు చేస్తే తప్పక డబల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పేదలకు దక్కడం ఖాయమన్నారు. పేదలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తక్షణమే జోక్యం చేసుకొని అర్హులైన పేదలకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, బుర్రి శ్రీరాములు, కోట గోపి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ సత్యనారాయణ, సీపీఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, బానోత్ లచ్చిరాం, డివైఎఫ్ఐ మండల అద్యక్షులు వెలుగు మధు చెగువేరా, ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు ములుకూరి మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖ అధ్వర్యంలో 2కె రన్..

*మిర్యాలగూడ క్రైం, జూన్ 12 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మిర్యాలగూడ పోలీశాఖ అధ్వర్యంలో పట్టణంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు 2కె రన్ నిర్వహించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు 2కె రన్ జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. 2కె రన్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, బిఅర్ఎస్ నాయకులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, పోలీస్ అధికారులు, పోలీసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతిభకనబర్చిన ప్రథమ ఐదుగురు బాలికలకు, ఐదుగురు బాలురులకు, అశావర్కర్లు, పోలీసులకు 20మందికి ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి రూ.1000ల చొప్పున రూ.20వేలు నగదును ఎమ్మెల్యే భాస్కర్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ విజయసింహారెడ్డి, రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అర్డీఓ చెన్నయ్య, డిఎస్‌పి వెంకటగిరి, సిఐలు రాఘవేందర్, నర్సింహ్మారావు, ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐలు నర్సింహులు, రవికుమార్, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, పిడి కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, బిఅర్ఎస్ నాయకులు చిట్టిబాబునాయక్, పూనాటి లక్ష్మినారాయణ, మదార్‌బాబా, వేణుగోపాల్‌రావు, మట్టపల్లి సైదులుయాదవ్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, కౌన్సిలర్లు, అయాశాఖల అధికారులు, అశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ఘనస్వాగతం పలికిన పాల్వాయి గ్రామస్తులు

*గుర్రంపోడ్, జూన్12, ప్రభాతవార్త:*



పాల్వాయి గ్రామంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా సిఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర సందర్భంగా ఆ ఊరు గ్రామ ప్రజలు కోలాటాలు మరియు సంస్కృతిక కార్యక్రమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం భాగంగా భట్టి విక్రమార్క అక్కడి ప్రజల కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ప్రభుత్వం మనదే అప్పుడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంట పరిహారాలు, రుణమాఫీ వంటి కార్యక్రమాలను అమోదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గట్టుపల్లి నిర్మల మణిపాల్ రెడ్డి, బైరెడ్డి విజయ్, మాసిన వెంకట్‌రెడ్డి, గిరి, శ్రీను, చిలువేరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయం పునఃనిర్మాణానికి శంకుస్థాపన

*భువనగిరి, ప్రభాతవార్త :*

భువనగిరి ఖిల్లా వద్ద శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయం పునఃనిర్మాణానికి మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద వేదపండితులు అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని చేతులమీదుగా మంగళవారం శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా గణపతి హోమం స్వస్తి వాచకం నవగ్రహారాధన శంకు ప్రతిష్టాపన కార్యక్రమాలు వేద పండితుల సమక్షంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ భక్తి బావం అలవర్చుకోవాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభ అనిల్‌కుమార్‌రెడ్డ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకోవాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభ



అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దేవాలయం పునఃనిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు వైస్ చైర్మన్ చింతల క్రిష్ణయ్య, వివేరి హోటల్ యజమాని సద్ది వెంకట్‌రెడ్డి, పునఃనిర్మాణాన్ని కమిటీ గౌరవ అధ్యక్షులు దొంత లక్ష్మన్ చైర్మన్ తాడూరు చంద్రయ్య, మాజీ చైర్మన్‌లు ఇట్టబోయిన గోపాల్, తాడెం రాజశేఖర్ సభ్యులు, కేమోజు మల్లికార్జునచారి, పచ్చల హేమలత, జగన్ , పంగరేక్క స్వామి, వడిచర్ల కృష్ణయాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, దేవాలయ ఈవో నరేందర్‌రెడ్డి, భీస్మ, భారత్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ రన్‌లో భువనగిరి కిలాపై రెపరెపలాడిన మువెన్నెల జెండా

*భువనగిరి ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రన్ కార్యక్రమాన్ని రాచకొండ పోలీస్ కమిషనరేట్ భువనగిరి ఆధ్వర్యంలో భువనగిరి కోట ట్రెక్కింగ్‌ను ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, రాచకొండ జాయింట్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 11వ రోజు తెలంగాణ రన్ కార్యక్రమాన్ని రాచకొండ పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన తెలంగాణలో ఏకశిల పర్వతమైన భువనగిరి కోటను ట్రెక్కింగ్ చేస్తూ 200 మీటర్ల జాతీయ జెండాను సుమారు 300 మందితో రాణి మహాల్ వద్ద జాతీయ జెండాను ముఖ్యఅతిధి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఎగురవేశారు. పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు, యువకులు, ప్రజలు అందరూ కలిసి 200 మీటర్లే జాతీయ జెండాను కోట చుట్టూ ప్రదర్శిస్తూ జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. అనంతరం తెలంగాణ రన్ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రన్ కార్యక్రమంలో భాగంగా నేను స్వయంగా మొదటిసారి భువనగిరి కోటను ట్రెక్కింగ్ చేసి జెండా ఎగురవేయడం గొప్ప అనుభూతిని కలిగించిందని, భువనగిరి కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి మొదటి స్థానంలో నిలపడానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ భువనగిరి జోన్, జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి కోటపైన 200 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ కోటపైన జాతీయ జెండా ఎగరవేయడం అనేది గొప్ప విషయమని, తెలంగాణ రాష్ట్రంలో ఏకశిలా పర్వతంగా ఉన్నటువంటి భువనగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం రాచకొండ కమిషనరేట్ జాయింట్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. రాచకొండ కమిషనరేట్ భువనగిరి జోన్ ఆధ్వర్యంలో తెలంగాణ రన్ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తూ భువనగిరి కోటపైన 200 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ భువనగిరి ఖిల్లాపైన జాతీయ జెండాను యువకులు, క్రీడాకారులు, ప్రజలతో కలిసి ఎగురవేయడం అనేది చాలా సంతోషకరమైన విషయమని, ఫ్రెండ్లీ పోలీసులు ప్రజలకు దగ్గర చేస్తూ శాంతి భద్రతలను కాపాడడంలో తెలంగాణ రాష్ట్రం ముందుంటుందని అన్నారు. అనంతరం తెలంగాణ రన్ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లా తెలంగాణ సాంస్కృతిక



సారధి కళాకారులు ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి ధనాంజనేయులు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.